## రైతన్నను కాపాడే 'గేమ్ ఛేంజర్

చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' రూపొందింది. నిర్మాతగా దిల్ రాజుకి ఇది 50వ సినిమా. అందువలన ఈ సినిమా సంఖ్యా పరంగా ప్రత్యేకతను సంతరించుకుంది. భారీతారాగణంతో రూపొందిన ఈ సినిమాకి తమన్ సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలోని 5 పాటల కోసం 75 కోట్లు ఖర్చు చేశారనేది హాట్ టాపిక్ గా మారిపోయింది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## అందుకే ఇంటర్‌తో ఆపేశాను...

నేను కోరుకున్న చదువు పుస్తకాల్లో కానీ... క్లాస్‌రూంలో కానీ లేదని, అందుకే ఇంటర్‌తో చదువు ఆపేశానని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ బుక్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికపై ఏర్పాటు .

సూర్యాపేట | శుక్రవారం | 02-01-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 319 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# 8న విశాఖకు రానున్న మోదీ

- నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి..
- అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



విశాఖ, జనవరి02,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ చేరుకుంటారని తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం.ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

# ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

### - సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటన- జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు

హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం జనవరి 3న 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడంపై తెలంగాణ ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది.










## సాగు చేసే ప్రతి రైతుకు

# రైతు భరోసా...

- ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
- రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

### రైతు భరోసాపై కేబినెట్ సబ్‌కమిటీ కీలక నిర్ణయాలు...

**హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.**

రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది.కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.



## ఆన్‌లైన్ టికెటింగ్ విధానం

# అమలు చేయాలి

- సినీ ఇండస్ట్రీ లో కీలక మార్పులకు రంగం సిద్ధం
- పరిశ్రమను బలోపేతం చేయటం తో పాటుగా పారదర్శకత పెంచేలా కొత్త నిర్ణయాలు
- కొత్త నిర్ణయాల పైన కూడా ప్రభుత్వం కసరత్తు

జనవరి02,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట సంఘటన, అల్లు అర్జున్ అరెస్ట్, అనంతరం తెలంగాణా ప్రభుత్వం, కొందరు సినీ పెద్దల మధ్య మాటల తూటాలు,కొందరు సినీ ప్రముఖులు, ప్రభుత్వం మధ్య జరిగిన భేటీ వంటి సంఘటనల నేపధ్యంలో సినీ ఇండస్ట్రీ లో కీలక మార్పులకు రంగం సిద్దం అవుతోంది. పరిశ్రమను బలోపేతం చేయటం తో పాటుగా పారదర్శకత పెంచేలా కొత్త నిర్ణయాల పైన కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట సంఘటన, అల్లు అర్జున్ అరెస్ట్, అనంతరం తెలంగాణా ప్రభుత్వం, కొందరు సినీ పెద్దల మధ్య మాటల తూటాలు,కొందరు సినీ ప్రముఖులు, ప్రభుత్వం మధ్య జరిగిన భేటీ వంటి సంఘటనల నేపధ్యంలో సినీ ఇండస్ట్రీ లో కీలక మార్పులకు రంగం సిద్దం అవుతోంది. పరిశ్రమను బలోపేతం చేయటం తో పాటుగా పారదర్శకత పెంచేలా కొత్త నిర్ణయాల పైన కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తెలుగు సినీ పరిశ్రమలో కీలకమైన మార్పులు రానున్నాయిఅని ఇప్పటికే టాలీవుడ్ లో ఒక టాక్ వినిపిస్తోంది.. పుష్ప 2 సినిమా విడుదల, అల్లు అర్జున్ అరెస్ట్ పరిణామాలతో తెలంగాణ ప్రభుత్వానికి తెలుగు సినీ పరిశ్రమకు మధ్య దూరం పెరిగింది. ఈ దూరాన్ని తొలగించి తిరిగి సానుకూల వాతావరణం ఏర్పడే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఇది ఒక మంచి పరిణామమని కొందరు సినీ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ సినిమా పరిశ్రమలో రావాల్సిన మార్పుల పైన సినీ ప్రముఖులకు స్పష్టత ఇచ్చారు.సినీ ప్రముఖులు తెలంగాణ ముఖ్యమంత్రి తో చర్చల సమయంలో ప్రభుత్వం ఇండస్ట్రీకి పూర్తి సహకారం అందిస్తుందని ,ఇందు కోసం పరిశ్రమకు ఏం కావాలో ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.


➢మిగతా 4వ పేజిలో..


## హైదరాబాద్ చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై

# హైకోర్టులో విచారణ...

- 3,532 చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అంశంపై విచారణ
- 700కు పైగా చెరువులకు తుది నోటిఫికేషన్ ఇచ్చినట్లు న్యాయవాది వెల్లడి
- మిగిలిన చెరువుల తుది నోటిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్న ప్రభుత్వ న్యాయవాది




హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని 3,532 చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అంశంపై హైకోర్టు విచారించింది. హైడ్రా విడుదల చేసిన ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.కోర్టు ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 700కు పైగా చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన చెరువులకు సంబంధించి కూడా తుది నోటిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనల అనంతరం తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

## కేటీఆర్ జైలుకు

# వెళ్లడం ఖాయం

### - కడియం శ్రీహరి

- కేసీఆర్ కుటుంబంలోని వారంతా నిజాయితీపరులైతే అన్ని కేసులు ఎందుకున్నాయని ప్రశ్న
- 2014కు ముందు కేసీఆర్ ఆస్తులెన్ని? ఇప్పుడెన్ని? అని నిలదీత
- కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్ రావు తప్పు చేశారని ఆరోపణ



హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే జైలుకు వెళ్లి వచ్చారని, ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్ కూడా జైలుకు వెళతారని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలోని వారంతా నిజాయితీపరులే అయితే ఒక్కొక్కరిపై అన్ని కేసులు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఆస్తి ఎంత? ఇప్పుడు ఎంత? అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్ రావు ఎన్నో తప్పులు చేశారన్నారు.ఎన్నో పథకాల్లో అక్రమాలు చేశారన్నారు. దళితబంధు, రైతుబంధులో ఎంతో అవినీతి జరిగిందన్నారు. దళితబంధులో కమిషన్ తీసుకొని ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని కడియం శ్రీహరి సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.



# ఈడీ విచారణకు బీఎల్‌ఎన్ రెడ్డి డుమ్మా

- ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ గా చేసిన బీఎల్‌ఎన్ రెడ్డి
- విచారణకు హాజరు కావడానికి సమయం కావాలని కోరిన బీఎల్‌ఎన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) తెలంగాణ రాజకీయాలు ఫార్ములా ఈ-కార్ రేసు చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ ఏ1గా ఉన్నారు. ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ గా పని చేసిన బీఎల్‌ఎన్ రెడ్డి ఉన్నారు. ఈ కేసును ఓవైపు ఏసీబీ, మరోవైపు ఈడీ విచారిస్తున్నాయి. కేటీఆర్ క్వాష్ పిటిషన్ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు పరిధిలో ఉంది. కేటీఆర్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు తీర్పును రిజర్వ్ లో ఉంచింది. తాము తీర్పును వెలువరించేంత వరకు కేటీఆర్ పై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.



# అల్లు అర్జున్ తప్పేమీ లేదు...

### - బోనీకపూర్

హైదరాబాద్,జనవరి02,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్ స్పందించారు. ఈ ఘటనకు అల్లు అర్జున్ ను నిందించాల్సిన అవసరం లేదని... ఎక్కువ మంది జనాలు రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ఆయన అన్నారు.దక్షిణాది ప్రేక్షకులకు తమ అభిమాన హీరోలపై అభిమానం ఎక్కువగా ఉంటుందని బోనీకపూర్ చెప్పారు. తమిళ స్టార్ అజిత్ నటించిన ఒక సినిమాకు అర్ధరాత్రి షోకు తాను వెళ్లానని... దాదాపు 20 వేల మంది థియేటర్ దగ్గర ఉన్నారని... సినిమా థియేటర్ వద్ద అంతమందిని చూడటం తనకు అదే తొలిసారని అన్నారు.

## శ్రీవారికి హుండీ ఆదాయం

# రూ.1,365 కోట్లు



తిరుమల,జనవరి02,(నిజం చెపుతాం) తిరుమల శ్రీవారికి హుండీ ద్వారా గతేడాది రూ.1,365 కోట్ల ఆదాయం సమకూరిందని తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం 2024 లో 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని వివరించింది. ఇందులో 99 లక్షల మంది తలనీలాలు సమర్పించుకున్నారని టీటీడీ పేర్కొంది. భక్తులకు ఏడాది మొత్తంలో 12.14 కోట్ల లడ్డూలు విక్రయించినట్లు తెలిపింది. టీటీడీ ఆధ్వర్యంలోని వివిధ సత్రాలలో 6.30 కోట్ల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని పేర్కొంది.

# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



సంస్థాన్ నారాయణపురం,జనవరి2,(నిజం చెపుతాం): జువ్వగని శ్రీకాంత్ గౌడ్,సుర్వి సురేష్ గౌడ్ ల మణికంత కార్ బజార్,వెహికల్ ఇన్సూరెన్స్ లకు సంబందించిన క్యాలెండర్,డైరీలను ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు,బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,జువ్వగాని రజినీకాంత్,సుర్వి నరేష్,జువ్వగాని విజయ్,సుర్వి వెంకటేష్,గుండు లింగస్వామి,గుండు అనిల్,గుండు నవీన్,సిల్వర్ గణేష్,సుర్వి మహేష్,సుర్వి శేఖర్,తదితరులు,పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



**- నారాయణపురం మండల మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,జనవరి2,(నిజం చెపుతాం):నూతన సంవత్సరం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారి సొంత గృహంలో మర్యాదపూర్వకంగా నారాయణపురం మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ కలిశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకు పుష్పవిచ్చాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు ,తదితరులు,పాల్గొన్నారు

# అభివృద్ధి పథంలో మునుగోడు క్యాలెండర్ ఆవిష్కరణ-2025






సంస్థాన్ నారాయణపురం,జనవరి2,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో అభివృద్ధి పథంలో మునుగోడు క్యాలెండర్ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా,గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి,మన్నె నర్సింహ్మా రెడ్డి,మాజీ ఎంపీపీ బుజ్జి,ఉప్పల లింగస్వామి,అంతటి ధనరాజ్ గౌడ్,భీమిడి రామకృష్ణా రెడ్డి,మిమిక్రీ రమేష్,రిటైర్డ్ ఎస్సై సూదిని దేవేందర్ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి,కిషన్ నాయక్, నేర్లకంటి వెంకటేశం,దామోదర్ గౌడ్,ఉడుగు సందీప్ గౌడ్,ముద్దంగుల రమేష్,దోనూరు శేఖర్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చాంద్ పాషా మరణం బాధాకరం

**- వెంకంబావి తండా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్**



సంస్థాన్ నారాయణపురం,జనవరి2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంబావి తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి మమ్మద్ చాంద్ పాషా అనారోగ్యంతో పరమపదించారు.ఆయన అంత్యక్రియలు వారి స్వగ్రామం పల్లాల శాలిగౌరారం మండలంలోని వల్లాలలో అంత్యక్రియల్లో పాల్గొన్న వెంకంబావి తండా మాజీ సర్పంచ్ పానుగోత్ పాండురంగ నాయక్.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి రాంరెడ్డి,కొర్ర రఘు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, లింగస్వామి,వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నిరాశ్రయులకు విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



యాదగిరిగుట్ట,జనవరి2(నిజంచెపుతాం) విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ దాతృత్వం చాటింది. విపరీత చలిగాలుల మధ్య యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సింహద్వారం వద్ద,రోడ్లపై,వీధుల్లో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద పడుకొని ఉన్న నిరాశ్రుయులను గమనించిన యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ కార్యకర్తలు మంగళవారం రాత్రి సుమారుగా 30 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు.

# టీటీడీపీ సీనియర్ నాయకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**-పోగుల సైదులు గౌడ్**



మిర్యాలగూడ జనవరి 2 (నిజం న్యూస్)తెలంగాణ తెలుగుదేశం పార్టీ (టీటీడీపీ) సీనియర్ నాయకులు పోగుల సైదులు గౌడ్ గారు పార్టీకి తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులు, టీటీడీపీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ లను కలిసి శుభాకాంక్షలు అందించారు.నాయకుల సందేశం:ఈ కార్యక్రమంలో సైదులు గౌడ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన తనను గుర్తుచేసుకుంటూ, ఎన్టీఆర్ స్థాపించిన పసుపు పార్టీని నమ్మి, నేటి వరకు పార్టీకి అంకితంగా పనిచేస్తున్నామన్నారు.పార్టీ విశ్వసనీయతపై అభిప్రాయం:"ఎన్ని ఆఫర్లు వచ్చినా, ఎన్ని అవకాశాలు తలుపుతట్టినా, నా ఏకైక మాట– నేను తెలుగుదేశం పార్టీలోనే ఉంటాను. చంద్రబాబు నాయుడు గారితో కలిసి పని చేస్తానన్న నమ్మకం మాకు ఉంది," అని గౌడ్ గారు స్పష్టం చేశారు.తెలంగాణలో పూర్వవైభవంపై ఆశాభావం:తెలుగుదేశం కార్యకర్తల కృషి, పార్టీ క్యాడర్ బలం, నిజాయితీ కలిగిన నాయకత్వం ద్వారా త్వరలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేతల అందరికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పార్టీకి తాను అంకితభావంతో ఉంటానని తెలియజేశారు.

# .ఇండ్ల స్థలాల పంపిణీ కొరకు జె సి బి ద్వారా కంప చెట్లను తొలగించే పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్ర శేఖర్



తిరుమలగిరి (సాగర్)జనవరి 2 (నిజం న్యూస్) తిరుమల గిరి సాగర్ మండల పరిధిలోని సిల్గాపురం గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు మాజీ సి ఎల్ పి నేత శ్రీ కుందూరు జానారెడ్డి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసిన భూమిలో గత పది సంవత్సరాలుగా కంపచెట్లు పెరిగి పోయింది గత నెల మన శాసన సభ్యులు శ్రీ కుందూరు జయ వీర్ రెడ్డి పరిశీలించి స్థలాల పంపిణీ కొరకు శుభ్రపరచాలని ఆదేశించారు వారి ఆదేశానుసారం హలియ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కాలసాని చంద్ర శేఖర్ సొంత ఖర్చులతో చెట్లు తొలగించే కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలన లో పేదలు గూడు లేక చాలా ఇబ్బందులు పడ్డారు అలాంటి వారికి నియోజక వర్గ వ్యాప్తంగా గతంలో జానా రెడ్డి మంత్రిగా కొనుగోలు చేసిన భూములు ఉన్న గ్రామాల్లో ఎంఎల్ఏ చొరవ తీసుకుని దశాబ్దాలుగా పంపిణీ కి నోచుకోని స్థలాలను లను పేదలకు పట్టాల కొరకు చొరవ తీసుకొని తనకు పేదల పక్షాన నిలిచారు వారికి ఈ ప్రాంత ప్రజల పట్ల అభివృద్ధి పట్ల ఉన్న చిత్త శుద్ది కి నిదర్శనం అని కొనియాదారుఈ కార్యక్రమం లో రాజవరం ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీను, భిక్షాలు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ తైక్వాండోలో బంగారు పథకం సాధించిన మాయేరా కుల్సుమ్

**- ఎస్ఆర్ డీజీ పాఠశాల గర్వకారణం**




మిర్యాలగూడ జనవరి 2(నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాలలో 6వ తరగతి విద్యార్థిని మాయేరా కుల్సుమ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో అద్భుత ప్రదర్శన చేస్తూ బంగారు పథకం గెలుచుకుని జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చింది.డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ తైక్వాండో పోటీల్లో అండర్ 14 విభాగంలో పాల్గొన్న కుల్సుమ్ తన అద్భుత ప్రతిభతో బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా ఎస్ఆర్ డీజీ పాఠశాల డీజీఎం, జోనల్ ఇంచార్జి సురేష్, ప్రిన్సిపాల్ జానీ మరియు ఉపాధ్యాయులు మాయేరా కుల్సుమ్‌ను ఘనంగా అభినందించారు. వారు మాట్లాడుతూ, "కుల్సుమ్ విజయం పాఠశాల పేరును నిలిపే గొప్ప మైలురాయి. ఆమె భవిష్యత్తు మరింత ??వ్లలంగా ఉండాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఈ గర్వకారణ ఘనతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**హైలైట్ వీడియో పాయింట్స్:**

**1. విజయం: మాయేరా కుల్సుమ్ బంగారు పథకం సాధన.**

**2. ఆయోజకులు: గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ.**

**3. అభినందనలు: డీజీ మేనేజర్, జోనల్ ఇంచార్జి, ప్రిన్సిపాల్ ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలు.**

**4. విజయ ప్రేరణ: పాఠశాల అభివృద్ధి, క్రీడా ప్రోత్సాహం.**

# ఆలేరు వాగును చెత్త డంపింగ్ యార్డుగా మారుస్తున్న మున్సిపల్ అధికారులు..

**- మోరిగాడి రమేష్ సిపిఎం పట్టణ నాయకులు**



ఆలేరు జనవరి 2 (నిజం చెపుతాం)సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వాగులో మున్సిపాలిటీ వారు పట్టణ వ్యాప్తంగా సేకరిస్తున్న చెత్తను వాగులో వేస్తున్న ప్రదేశాన్ని పరిశీలన చేశారు.ఈ సందర్భంగా పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు సంవత్సరాల పాలన కాలం పూర్తి కావస్తున్నప్పటికీ కనీసం మున్సిపాలిటీకి చెత్త డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసుకోవడంలో ఆలేరు చైర్మన్,అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చెందారని పట్టణ వ్యాప్తంగా సేకరిస్తున్న చెత్తను వాగులో పోయడం ద్వారా వర్షాకాలం వాగు ప్రవహించినప్పుడు కలుషితమైనటువంటి నీరు భూగర్భంలోకి చేరుతుందని,దీనివల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సినటువంటి మున్సిపల్ అధికారులు వాగులో ఊరంతా సంబంధించిన చెత్త చిదారాన్ని వేసి భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నటువంటి పరిస్థితులు ఇప్పటికైనా జిల్లా అధికారులు పరిశీల చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పట్టణం లో నివాసం ఉంటున్న వేలాది కుటుంబాల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత జిల్లా యంత్రాంగానికి పై ఉందని వెంటనే స్పందించి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు,భువనగిరి గణేష్,ఎండి.మతిన్ మాదాని నవీన్,మోరిగాడి కిష్టయ్య ఎండి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక

ఆలేరు జనవరి 2 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుడ్ల గూడెం లోని కే.బి.ఆర్ గార్డెన్ లో గురువారం నాడు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో ఆలేరు మండల కమిటీ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ అధ్యక్షత వహించి పద్మశాలి ఆలేరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులు సామల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు,చింతకింది బలరాం,గుండు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి అంకం రాజు,కోశాధికారి అంకం మల్లేశం,కార్యదర్శులు ఎలగందుల రామబుషి,కుర్రి మార్కండేయ,ప్రచార కార్యదర్శి,ఎలగందుల సిద్దులు,కార్యవర్గ సభ్యులు బేతి నరేందర్,రచ్చ ఆంజనేయులు,చింత కింది నరసింహులు,మదూరి యాదగిరి,మదూరు పుండరీకం,ఎలగందుల రాజు,గౌరవ సలహాదారులు దాసి శంకర్ రిపోర్టర్,కటకం వెంకటేష్,సీసా శ్రీహరి,ఎలగందుల,లక్ష్మీ నరసయ్య,నోముల వాసుదేవ్,రచ్చ రానర్సయ్య మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# అవంతిపురం వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ




మిర్యాలగూడ జనవరి 2 (నిజం న్యూస్) నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యుడైన కుందూరు రఘువీరారెడ్డి జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమీపంలోని అవంతిపురం గ్రామంలో వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బొంగరాల కిరణ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, కుందూరు రఘువీరారెడ్డి ప్రజల కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వసుకుల గోపి, కుక్కల నరేష్, పసుపుల నగేష్, శ్రీకాంత్, ఇరుగు సతీష్, హరితేజ గౌడ్, కిట్టు, సైదులు, నవీన్ తదితరులు పాల్గొని వృద్ధుల్ని పరామర్శించి వారికి పండ్లు అందజేశారు.వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు ఈ సేవా కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కుందూరు రఘువీరారెడ్డి సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని కిరణ్ అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు



మిర్యాలగూడ జనవరి 2 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాపూజీ నగర్ నివాసి కోడెల వెంకటేశ్వర్లు గారికి రూ. 54,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 7వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి (మిర్యాలగూడ సీతక్క) చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ పాతూరి ప్రసాద్, కాంగ్రెస్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, పిన్నపురెడ్డి రామిరెడ్డి, మన్యం శ్రీనివాసరావు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.మిర్యాలగూడ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే బీర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పిట్టల బాలరాజ్



యాదగిరిగుట్ట,జనవరి2 (నిజంచెపుతాం) నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను గురువారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరేకార్ శ్రీను,కరీం భాయ్తదితరులుతదితరులు ఉన్నారు.

# పి.ఆర్.టి.యు.టి.ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మోటకొండూరు: జనవరి 02(నిజం చెపుతాం) పిఆర్టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం మోటకొండూరు మండల కేంద్రములోని విద్యాధికారి కె.రఘురాం రెడ్డి చేతుల మీదుగా జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ...నూతన సంవత్సరంలో విద్యాశాఖకు వన్నెతెచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కె.ఉమా శేఖర్,ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొడపర్తి సోమయ్య,కడారి నర్సిరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్,మండల అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నాగరాజు, రమాదేవి,గోపాల్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-నల్లమోతు భాస్కర్ రావు**



మిర్యాలగూడ జనవరి 2 (నిజం న్యూస్)ఆంగ్ల నూతన సంవత్సరం%–%2025 సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హైదరాబాద్ లో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు మరియు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నివాసాలకు వెళ్లి పూల బొకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా, భాస్కర్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సారథ్యంలో సమిష్టిగా కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరు లో ఘనంగా ఏపీ వర్ధన్ 9వ వర్ధంతి



ఆలేరు జనవరి 2 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అమరజీవి కామ్రేడ్ ఏపీ బర్ధన్ 9వ వర్ధంతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు పోరాటాలు నడిపిన చరిత్ర కామ్రేడ్ ఏపీ వర్ధన్ కు ఉందని అన్నారు. ఈ అలాగే భారత కమ్యూనిస్టు పార్టీని సిపిఐ ని భుజానేసి అనేక పోరాటాలు నడిపిన త్యాగమూర్తి అమరజీవి ఏపీ బర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తట్టు అంజనేయులు,పల్లె శీను కుమార్,జాంగిర్,బి.సర్వర్ భవాని,లక్ష్మి,తత్తర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్,జనవరి 2(నిజం చెవుతాం): చౌటువ్పల్ మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామపంచాయతీలో గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల పార్టీ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ ఆధ్వర్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి బడుగు లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సామాన్య ప్రజలకు గ్రామాలలో ప్రజల సంక్షేమం,ప్రజల అభివృద్ధి బాగు కొరకు పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదన్నారు. ఇప్పటివరకు భారతదేశంలో 95 లక్షల సభ్యత్వ నమోదు జరిగిందంటే అతి బలమైన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. కోటికి పైగా సభ్యత నమోదు కార్యక్రమానికి లక్ష్యంగా పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ నేతలను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ మంది ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ,మారగోని జంగయ్య గౌడ్,పలసం అంజయ్య గౌడ్,సాయి రెడ్డి,రామిరెడ్డి,శంకరయ్య గౌడ్,చిన్న అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట,జనవరి 2 (నిజంచెపుతాం) పీఎం కిసాన్ సన్మానిది కింద రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం పెంచడం అర్హనీయమని యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తా వద్ద బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న ఇంతవరకు రుణమాఫీ చేయకపోగా ఉన్న రైతు భరోసాలో కూడా కోత పెట్టాలని చూస్తున్నారని, రైతు పక్షపాతి అయినటువంటి మోదీ రైతుల సంక్షేమం కోసం కోసం అద్భుతమైన పథకాలను ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రచ్చ శ్రీను, కాదూరి అచ్చయ్య,బోడ బుచ్చిబాబు, రాజిరెడ్డి,మందోజు నరేష్,దొమ్మాట ప్రభాకర్,ఆలేటి కర్ణ,వాల్మీకి అజయ్,పోకల రాము,గాదె వంశీ,ఆకుల దేవేందర్,పలుగులసురేష్ ,టైలర్ నరేష్ ,దొమ్మాట నరేష్,వంగ శ్రీకాంత్,ఉపేందర్,మహేష్, కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 02(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజ నరసింహా,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,లను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,నాయకులు పార్లమెంట్ సభ్యులు హేరేకార్ శ్రీను,పిట్టల బాలరాజ్,ఎండి,కరీం పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమల యాత్రకు బయలుదేరిన భక్తులు







చౌటుప్పల్ జనవరి 2(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి వారి మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం. అయ్యప్ప స్వాములు యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ పాల్గొన్నారు. ఇరుముడితో కేరళలోని శబరిమలై వెళ్తున్న అయ్యప్ప మాలదారుల దర్శన యాత్ర సందర్భాన్ని పురస్కరించుకొని మాలదారులను సన్మానించి,అయ్యప్ప స్వామి దర్శనంతో క్షేమంగా తిరిగి రావాలని,అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్ మరియు గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జనగాం గ్రేటర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్,కంపాస్ బాక్సుల పంపిణీ



ఆలేరు జనవరి 2 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ గ్రేటర్ జనగాం సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు కంపాక్స్ బాక్స్ ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక చైతన్యం,సామాజిక స్పృహ,నైతిక విలువలను పెంపొందిస్తూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుటలో లయన్స్ క్లబ్ సేవలు అనిర్వచనీయమని మును ముందు కూడా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా క్లబ్ ఆలోచిస్తుందని అన్నారు. విద్యార్థులందరూ కూడా ఈ స్టడీ మెటీరియల్ ని మంచిగా చదివి 10 జీపీఏ తో పాఠశాలకు గ్రామానికి మరియు ఈ లైన్స్ క్లబ్ కి మంచి పేరు తేవాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ హరికిషన్ రెడ్డి,లయన్ రవీందర్ రెడ్డి,లయన్ అల్లాడి ప్రభాకర్,లయన్ రాజబోసు,జనగామ గ్రేటర్ ప్రెసిడెంట్ బూడిద శ్రీనివాస్,సెక్రెటరీ శ్రీకాంత్,మరియాల రమేష్ బాబు,వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ,సెక్రెటరీ రమణచారి మరియు టంగుటూరు వాస్తవ్యులు మార్క లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమనికి ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి అధ్యక్షత వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ప్రమాద భీమా 10 లక్షలకు పెంచాలి...





### - కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి డిమాండ్

తుర్కపల్లి: జనవరి 02(నిజం చెపుతాం)భవన నిర్మాణ కార్మికుల ప్రమాద భీమా ను ఆరు లక్షల ముప్పై వేల నుండి పదిలక్షలకు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల వద్దకు వెళ్లి పని ప్రదేశాల్లో సిఐటియు సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు గత బి.ఆర్.యస్ ప్రభుత్వం 1005 కోట్ల నిధులు దారి మళ్లించారని ప్రస్తుతం సంక్షేమ బోర్డు ప్రైవేట్ సంస్థల కు అప్పజెప్పే కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న ప్రమాద భీమా ను ఆరు నుండి 10 లక్షలు,సహజ మరణానికి లక్ష ముపై వేలనుండి ఐదు లక్షలు,పిల్ల పెళ్లిళ్లకు,ప్రసూతి కి ఇస్తున్న సహకారం ముప్పై వేలనుండి లక్ష రూపాయలకు పెంచాలని,గత ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కార్డ్ ఇవ్వాలని మధ్యదళారిలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ చేర్పింపులో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు పోతరాజు జహంగీర్,మండల కన్వీనర్ తూటి వెంకటేష్ సిఐటియు నాయకులు కోట ప్రభాకర్, నాగరాజు,మల్లేష్,లలిత సంతు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ స్కూల్లో ఈవిటీజింగ్ పై అవగాహన



### - షీ టీం ఎస్సై నరేష్ సూచనలు

మిర్యాలగూడ జనవరి 2 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్ గోల్కొండ స్కూల్లో గురువారం షీ టీం ఆధ్వర్యంలో ఈవిటీజింగ్, డ్రగ్స్, సోషల్ మీడియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఎస్సై నరేష్ నాయకత్వం వహించారు. సదస్సులో ఎస్సై నరేష్ పిలుపు:విద్యార్థులు డ్రగ్స్, ఆల్కహాల్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా కారణంగా వచ్చే సమస్యలను నివారించుకోవాలని సూచించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు అప్రమత్తంగా వాడాలని, అనామిక నెంబర్ల నుండి వచ్చే కాల్స్ ఎత్తవద్దని హెచ్చరించారు. ఆత్మరక్షణ కోసం కరాటే, బాక్సింగ్, జూడో వంటి శిక్షణలు తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని తెలియజేశారు. ఈవిటీజింగ్ లేదా ఇతర వేధింపుల గురించి తెలియజేయడం కోసం డయల్ 100 సౌకర్యం వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేందర్ శ్రావణి, ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, టీచర్లు గోపాల్, అతీక్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, కళ్యాణి, మలీహ, రఫీ, భగవాన్, ఉసేన్, షీ టీం ఎ ఎస్ఐ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సు విద్యార్థుల భవిష్యత్తుకు గొప్ప అవగాహన కల్పించిందని పాల్గొన్నవారు ప్రశంసించారు.

## మహార్ వీరుల పోరాటం మరువలేనిది



వలిగొండ జనవరి 2 (నిజం చెపుతాం) హైదరాబాద్లోని లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న మాట్లాడుతూ బీమా కోరేగాం యుద్ధం జనవరి ఒకటవ తేదీన 1818 సంవత్సరంలో ఐదు వందల మహర్ సైన్యం 28 వేల మంది పీష్వా సైన్యంపై చేసిన యుద్ధంలో మహర్ సైనికులు విజయం సాధించిన సందర్భంగా మహారాష్ట్ర పూణే నగరంలో భీమా నది ఒడ్డున నిర్మించిన మహర్ యుద్ధ వీరుల ద్వారా అంటరాని కులాలకు విద్య అభ్యసించే అవకాశం మరియు అంటరాని జాతులకు మానవ హక్కుల పొందే అవకాశం లభించింది మహర్ వీరుల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు నారమళ్ళ నరసింహ, పెరుమాండ్ల యాదగిరి, బోడ విజయ్ కుమార్ మరియు సమతా సైనికల్ మార్షల్ ఆర్. పవన్ కుమార్, కె. నాగేష్, వి. బాబు రావు, ఎన్. రత్నయ్య, ప్రశాంత్, ఎన్. ఎల్లేష్ వి. ప్రణయ్, వి. అశోక్, కె వెంకటేష్, డి. రామచందర్, కె.శేఖర్, ఎం. రామచందర్, డి. లింగయ్య, పి. బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటరీకి గౌరవ వేతనం అందజేత..

### - కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి



మోటకొండూరు: జనవరి 02(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ముత్తి రెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యా వాలంటరీనీ ఏర్పాటుకు సహకరించాలని శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వారిని కోరగా వెంటనే వారు స్పందించి నాలుగు నెలల గౌరవ వేతనం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అప్పటి నుండి గౌరవ వేతనం అందిస్తూనే వస్తున్నారు. జనవరి నెలలో నెలలు పూర్తి కావడంతో...ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిలు పాఠశాలలు వచ్చి చివరి నెల వేతనాన్ని విద్య వాలంటరీ గంధమల్ల మౌనికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్.

### - 2వ రోజు యధావిధిగా కొనసాగిన హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె ..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 02(నిజం చెపుతాం)సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి.ఓను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జి.ఓను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి చేస్తున్న నిరవధిక సమ్మె 2వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు గోద శ్రీరాములు మద్దత్తు తెలిపి మాట్లాడుతూ...సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్క సారి కూలి రెట్ల ఒప్పందం జరుగుతుందని,తేదీ 4.10. 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగిందని, 3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ జరిగిన ఒప్పందని అమలు చేయనందున అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 100 మంది హమాలీలు మరియు స్లీపర్లు పనిచేస్తున్నారని హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం కావడంతో పేద ప్రజలకు రేషన్ బియ్యం అందడం లేదని కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి జి.ఓను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వారికి అండగా ఉంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్,నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్,ముడుగుల స్వామి,మామిండ్ల సత్యనారాయణ,బొజ్జ గణేష్,చంద్రయ్య, పాండరి,కిష్టయ్య, పరశురాములు,రాజు, స్వామి,నర్సింహా,నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ,శారద,శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ టికెటింగ్ విధానం అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

అందులో భాగంగా టికెట్ల విధానం నుంచి సినీ పరిశ్రమకు సౌకర్యాల పైన నివేదికలు సిద్ధం అవుతున్నాయని సమాచారం . తాజాగా ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎఫ్డీసీకి కీలక ప్రతిపాద నలు చేసింది. వీటిపై మంత్రివర్గంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో సినిమా సిటీ ఏర్పాటుకు వీలుగా 1500 నుంచి రెండు వేల ఎకరాల భూమని కేటాయించాలని కోరారు. ఆన్‌లైన్ టికెట్ విధానాన్ని అన్ని ప్రాంతాల్లోనూ అమలయ్యేలా దశల వారీగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచన చేసింది. ఇందు కోసం డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ విషయంలోనూ ఒక నిర్ణయం తీసుకోవాలని కీలక ప్రతిపాదన చేసింది. ఈ- ప్లాట్‌ఫాంలో ఉన్న పలు కంపెనీలు సినిమాలను ప్రదర్శించేందుకు అధిక చార్జీలను వసూలు చేస్తున్నాయని, వాటిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పరిధిలోనే ఒక డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ విధానాన్ని తీసుకొస్తే బాగుంటుందని సూచన చేసింది. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ పెద్ద హీరోల సినిమాల విడుదల సమయంలో బ్లాక్ టికెట్ల దందా జోరుగా కొనసాగుతోందని సినీ పరిశ్రమ ఆందోళన చెందుతోంది. ప్రైవేట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆధ్వర్యంలో వున్న కొన్ని ఆన్లైన్ టికట్ బుకుంగ్ సైట్ల నుండి నలికీ ధృవ పత్రాలతో రొజిష్టర్ చెసుకొని, కొందరు బ్లాక్ బుకుంగ్ అంటే పెద్ద సంస?్యలో టిక్కట్లు కొనుగోలు చేసి, వాటిని థియేటర్ ప్రాంగణంలో బహిరంగంగా అధిక ధరలకు అమ్ముతున్నారు. ఇందువలన కొన్ని బ్లాక్ మార్కెటింగ్ ముఠాలకు లక్షల్లో లాభాలు వస్తుంటే, ఆ లాభం సినిమా నిర్మాతలకు అందదం లేదు కాబట్టి బ్లాక్ టికెట్ల దందా నియంత్రించేందుకు ఆన్‌లైన్ టికెటింగ్ వ్యవస్థ ప్రవేశపెట్టాలని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఆన్‌లైన్ టికెటింగ్ విధానం అన్ని ప్రాంతాల్లో అమలయ్యేలా దశలవారీగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని సూచించింది. ఈ ఆన్‌లైన్ టికెట్ విధానాన్ని దశల వారీగా అమలుచేయాలని, వీటిలో జిల్లా కేంద్రాలు, మునిసిపాలిటీ పరిధిల్లో మొదటి విడత కింద, గ్రామపంచాయతీల్లో రెండో విడత కింద అమలు చేయాలని సూచించిందిడిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల విషయంలో కూడా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ప్రైవేట్ రంగంలో కాకుండా ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో అమలులో వున్న విధంగా ప్రభుత్వమే ఒక డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ విధానం తీసుకురావాలని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వానికి సూచించింది. ఆన్‌లైన్ టికెటింగ్ విధానంతో పాటు, ఈ సర్వీస్ ప్రొవైడర్‌లను ప్రభుత్వం తన పరిధిలోకి తీసుకొస్తే నిర్మాతలకు భారీ ఉపశమనం కలుగుతుందని వివరించారు. ఇక జాయింట్ వెంచర్ డిజిటల్ సినిమా టెక్నాలజీ విధానాన్ని అందుబాటులోకి తీసుకు రావడానికి కూడా ప్రభుత్వం అనుమతినివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న సినిమాలను ఇన్సెంటివ్‌లు, రాయితీలను అందించాలని కూడా పరిశ్రమ కోరింది. దీనివలన ఎంతోమంది కొత్త వారికి అవకాశం లభిస్తుందన్నారు. ఇక దాదాపు 41 తక్కువ బడ్జెట్ సినిమాలతో పాటు, 7పిల్లల చిత్రాలు ప్రభుత్వ రాయితీ కోసం ఎదురుచూస్తున్నాయని, వీటన్నింటికీ కలిపి రూ.4 కోట్ల వరకు రాయితీ ఇవ్వాల్సి ఉందని, వీలైనంత త్వరితగతిన రాయితీని అందించాలని కోరారు

**(కధనం : సి.హెచ్.ప్రతాప్)**

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన 3వ వార్డ్ కౌన్సిలర్ కవిత - బానోత్ వీరన్న



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 2(నిజం న్యూస్ ) గురువారం నాడు నర్సంపేట పట్టణంలోని 3వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్నగారు మాట్లాడుతూ నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు..లిఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,ముత్యం శ్రీనివాస్, రామగిరి యాదగిరి, మంచినీళ్ళ కృష్ణమూర్తి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర శిక్ష ఉద్యోగుల కు సంఘీభావం తెలియజేసిన టిఎన్జీవో



**- వడ్డే బోయిన శ్రీనివాస్, టి ఎన్జీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 02, (నిజం న్యూస్)గత 23 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలియజేస్తూ, టీఎన్జీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్డే పోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఇచ్చినటువంటి మాటకి కట్టుబడి ఉండి 19 వేల సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుకుంటూ విద్యా వ్యవస్థ చాలా కీలకమైంది. సమగ్ర శిక్ష ఉద్యోగులు, విద్యా వ్యవస్థకు మూల స్తంభాలాంటివారు పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు మాత్రమే ప్రభుత్వ బడిలో చదువుకుంటున్నారు. మరి అలాంటి పిల్లలకి టీచింగ్ పరంగా నాన్ టీచింగ్ పరంగా ఉన్నటువంటి అతి తక్కువ వేతనంతోపనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకి కచ్చితంగా న్యాయం జరగాల్సిందే జరగని పక్షంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో టీఎన్జీవో నాయకులు రాష్ట్ర అధ్యక్షులు మొత్తం కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా నిలబడతాం. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు యాకూబ్ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న రాష్ట్ర నాయకులు భాస్కరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి 16 కేజీబీవీల ప్రత్యేక అధికా రి మున్ని, స్రవంతి, సుమలత వివిధ విభాగాల ఉద్యోగులు అనిల్, ప్రభాకర్, బాబూలాల్, గణేష్, సాగర్, కల్పన, రాజశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అందరు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి...

**- చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్**



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 2(నిజం చెపుతాము )లింగగిరి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్ మరియు యు.బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ఆర్.బి.ఐ. సహకారంతో లింగగిరి గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీ ధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం గ్రామ ప్రజలకు చాలా శ్రేయస్కారం. ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు మిత్తిమీరిపోయాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారు. యువత మాత్రమే కాకుండ సమాజంలో చాలావరకు కొందరు నష్టపోతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దు మరియు ఆర్..బి.ఐ. మరియు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అందరు తప్పకుండ సద్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు. అనంతరం ఎఫ్.ఎల్. సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.బి.ఐ. బ్యాంక్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సి. సి. కిరణ్ కుమార్, ఎం.పి.ఎస్. ప్రధానొపాద్యాయులు కట్టస్వామి, ఆర్. పి. సునంద, ఎస్.ఎచ్ జి. మహిళ సంఘ ప్రతినిధులు దేవేంద్ర, భవాని, పార్వతి, రైతు సంఘ అధ్యక్షులు వీరన్న, యువజన కార్యదర్శి వేణు, నవీన్, ఎస్..బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతరించి పోతున్న జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం



**- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 02 (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్జీవోస్ కాలనిలో పుట్టిన రోజు జరుపుకుంటున్న కొమిరె సౌజన్య కు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న వారికి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి. మనం చేసే పనుల వలనే అన్నీ జరుగుతున్నాయి. దాన్ని నివారంచటం మన చేతుల్లోనే ఉంది. మనం వాడే పరికరాల వలనే ఇదంతా జరుగుతోంది.ఇంధనం వాడకాన్ని తగ్గించాలి. కాలుష్యాన్ని కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్స్ భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావు. మనం వదిలే కలుషిత గాలి వల్ల కూడా ఎంతో కాలుష్యం జరుగుతోంది,ఇదంతా కలగకుండా కాపాడాలి అంటే చెట్లను పెంచాలి.మనం పీల్చే గాలి చెట్ల నుండి వస్తుంది. అదే ప్రాణ వాయువు. కావున ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడే మొక్కలు నాటాలని , తమ పుట్టినరోజులు పెళ్లి రోజులు ఇండ్లలో జరిగే అన్ని కార్యక్రమాలలో వేడుకల సందర్భంగా ఆరోగ్యాన్నిచ్చే ఔషధ మొక్కలను పండ్ల మొక్కలను పూల మొక్కలను బహుకరిస్తుంటానని సామాజిక బాధ్యత కలిగిన పౌరులందరూ తనలాంటి పర్యావరణ ప్రేమికులను ప్రోత్సహించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షులు దైద వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి కోశాధికారి దోసపాటి మల్లయ్య అధ్యక్షులు ఏర్పుల వీరస్వామి శ్రీ బండ ఆశయ్య దైద హర్షిత్,దైద హర్షిక తదితరులు పాల్గొన్నారు.

## తండ గ్రామపంచాయతీలను గ్రామాలలో విలీనం చేసే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విరమించుకోవాలి

**- ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 2(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గం చెన్నారావు పేట మండలం అమీనాబాద్ పక్కన ఉన్నటువంటి పత్తి నాయక్ తండా గ్రామ పంచాయతీని విలీనం చేయవద్దని వ్యతిరేకిస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎల్ హెచ్ పి ఎస్ . సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మహాధర్న విధించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావాత్ వాసు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500 జనాభా కలిగినటువంటి తండాలను గ్రామపంచాయతీ గా చేసిన విషయం అందరికీ తెలిసిందే ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారు ఖానాపురం మండలంలో నూతనంగా ఏర్పడిన 17 గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రయత్నం చేస్తున్నారు ఇది సరైంది కాదు అని డిమాండ్ చేస్తున్నాం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదనంగా ఇంకా 200 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉన్నప్పటికీ మాధవరెడ్డి ప్రభుత్వాన్ని నిర్ణయాన్ని తుంగలో తొక్కి తండా గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రయత్నం సరైనది కాదని లంబాడా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు ఇలాగే కొనసాగితే నర్సంపేట నియోజకవర్గం మరో లకచర్ల అవుతుందని ఎమ్మెల్యే మాధవరెడ్డిని తండాలలో తిరగనివ్వమని హెచ్చరిక జారీ చేస్తున్నాం వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్యా జగన్ నాయక్ భానోతు సారంగపాణి జటోతు రమేష్ నాయక్ సురేష్ నాయక్ మల్లు నాయక్ హరి శంకర్ మురళి నాయక్ సంతోష్ నాయక్ పట్నీ బాయ్ కవిత గంగమ్మ కమల తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఈజీఎంఎం మార్కెటింగ్లో ఉద్యోగ అవకాశాలు

ఏటూరునాగారం(ములుగు) జనవరి02 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేదీ 07-0 1 2025 నాడు పి.ఎస్, ఆర్ గార్డెన్స్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చల్వాయి గోవిందరావుపేట మండలం ములుగు జిల్లా నందు అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ములుగు తెలియజేసినారు ఈ యొక్క మెగా జాబ్ మేళా మంత్రి దానసరి అనసూయ సీతక్క పంచాయతీరాజ్ , రూరల్ డెవలప్మెంట్ మంత్రివర్యులు చేప్రారంభోత్సవం చేసి జిల్లాలో గల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ మరియు 30 శిక్షణ ఇస్తూ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు అనగా ఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ ,ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ ఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ ఎం. ఐ .ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్న్షిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలికాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ద్వారా ఈ యొక్క ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కి తెలియజేసినారు.కావున ఈ యొక్క మెగా జాబ్ మేళా అవకాశాన్ని ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కోరనైనది.



## జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిఎన్జీవోస్ యూనియన్ సభ్యులు

ఏటూరునాగారం(ములుగు) జనవరి02 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ శ్రీపీ శబరిష్ ని, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ని, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు ని, మరియు జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు పోలురాజు యూనియన్ భవన్లో సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి గడ్డం రమాదేవి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సునీత, మీరు సిటీ యూనిట్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి కార్యదర్శి, పంచాయతీ సెక్రెటరీ ఫోరం సభ్యులు, శ్రీవాణి విజయ చింత సరిత రామ్ గోపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రశాంత్ వరుణ్, ఈశ్వర్ భాస్కర్, మేఘన, ప్రాన్యూష, స్నేహ, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా యంత్రాంగానికి ప్రజలు, పాత్రికేయులు సహకరించాలి...

**- నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం.**
**- జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి02 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాల పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తపనతో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు



గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే, భూక్యా మురళీ నాయక్...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి02,( నిజం న్యూస్).న్యూ మంజీర ప్యూరిఫైర్ డ్రింకింగ్, కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ,అనంతరం వాటర్ ట్యాంక్ ఆటోను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దేవరం ప్రకాశ్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వర్ణపు సోమయ్య, సీపీఎం జిల్లా నాయకులు సాధుల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్డ్ స్టడీ మెటీరియల్ బుక్స్ అందజేసిన తాసిల్దార్ టీ. వెంకటస్వామి



వరంగల్ ప్రతినిధి జనవరి 2 నిజం చెప్పుతా%శీ%వరంగల్ పర్వతగిరి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల యందు విద్యార్థులకు పర్వతగిరి తాసిల్దార్ టి. వెంకటస్వామి జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ స్టడీ మెటీరియల్ బుక్స్ విద్యార్థులకు విరాళం ఇవ్వడం జరిగింది. తాసిల్దార్ టి.వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుంటే మంచి ప్రయోజకులు అవుతారని విద్యార్థులను ప్రోత్సహిస్తూ గొప్ప ప్రయోజకులు కావాలని మీ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు విద్య పరంగా బుక్స్ గాని మెటీరియల్ గాని విద్యార్థులకు నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని తాసిల్దార్ వెంకటస్వామి అన్నారు. హాస్టల్ ఏమైనా సమస్యలు ఉన్న పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ అండ్ డి సిఓ పి .అపర్ణ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు జేఈఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది . పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ తాసిల్దార్ వెంకటస్వామి సార్ జేఈఈ స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు

# శ్రమ దోపిడీకి గురవుతున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్

**-ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం.**
**-ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలు మారడం లేదు.**
**-గుగులోతు సూర్య ప్రకాష్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కో కన్వీనర్.**

బయ్యారం:జనవరి.02.(నిజం చెపుతాం )బయ్యారం మండలం ఇర్సులపురం ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం తో కలిసి సిఆర్టి (కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్) ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించడం జరిగింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో వీధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధి నిరంతరం కృషి చేస్తు, గిరిజన విద్యాభివృద్ధికి సి ఆర్ టీ టీచర్ల పాత్ర చాలా కీలకమైంది అని



గుగులోతు సూర్య ప్రకాష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడాది కాలం గడుస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని,గత ప్రభుత్వం లాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా వ్యవహరిస్తూ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరికి కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 25 ఆశ్రమ పాఠశాలలో దాదాపు 6810 విద్యార్థులు వుండగా అందులో 109 మంది సి ఆర్టీ ఉద్యోగులు వున్నారని సిఆర్టి ఉద్యోగుల సమ్మె ద్వారా గిరిజన విద్యార్థులకు పాఠాలు ఆగడమే కాక విద్యార్థులు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు.ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక విధులు నిర్వహిస్తున్న (సి ఆర్ టి) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లకు వెంటనే మినిమం టైం స్కేల్ మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి.సిఆర్టి టీచర్స్ ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి.ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.మహిళా సి ఆర్ టి లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు వర్తింపజేయాలి.ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.సిఆర్టి లకు %ఖీ% (ప్రావినెంట్ ఫండ్) సౌకర్యం కల్పించాలి.61 సంవత్సరాలు నిండిన సిఆర్టి లకు 20 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి.సిఆర్టి లందరికీ హెల్త్ కార్డు సౌకర్యాన్ని అందించాలి. ఈ డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం,లేనియెడల సిఆర్టి ఉద్యోగులతో కలిసి, విద్యార్థులను భారీ సంఖ్యలో తరలించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మద్దతు పలికిన ఆశ్రమ పాఠశాల టీచర్స్ వార్డెన్ వాలు నాయక్, లాలయ్య,అంజయ్య,నాగేశ్వర్,రామయ్య,వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్ తదితరులు ఉన్నారు.

# గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ మృతి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 02 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన అనంతగిరి సతీష్ (32) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి సతీష్ డిసెంబర్ 31 న అప్పుల బాధ తటుకోలేక గడి మందు సివించినట్లు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే 108 కు సమాచారం అందించగా మహబూబాబాద్ ఏరియా హాస్పటల్ తరలించారు. ముడు రోజుల పాటు వైద్యము పొడుతూ గురువారం ఉదయం 9గంటలకు మృతి చెందినట్లు వారు తెలిపారు. కాగా మృతినికి కుమారుడు,కుమార్తె,భార్య ఉన్నట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వనపర్తి జిల్లా ముఖచిత్రం క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్,ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 02 (నిజం చెబుతాం) నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, మరియు ఎస్పీ ఆఫీసులో జిల్లా ఎస్పీ ,డి.ఎస్.పి. వారి వారి చేతుల మీదుగా వనపర్తి ముఖచిత్రం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,ఎస్పీ రావుల గిరిధర్ రావు క్యాలెండర్ ఆవిష్కరిస్తూ వనపర్తి చరిత్రను ఇంత గొప్పగా తీర్చిదిద్దిన అఖిలపక్ష ఐక్యవేదికను అభినందిస్తూ నేటి యువతరానికి వనపర్తి చరిత్ర చెప్పడం చాలా అవసరం అని ఈ తరం మరిచిపోతున్న మన గతాలను మనమే గుర్తు చేయాల్సి వస్తుందని దాన్ని పరిపూర్ణంగా క్యాలండర్ ద్వారా ఆవిష్కరించిన సతీష్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి వెళ్ళిన వారందరూ కలెక్టర్ కి, ఎస్పీ కి కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు,అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్



యాదవ్,బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, శివకుమార్, రవి, అక్కడే ఉన్న మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

బయ్యారం:జనవరి.02.(నిజం చెపుతాం)ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శు భాకాంక్షలు తెలియచేసిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అలాగే బయ్యారం మండల అభివృద్ధి గురించి ఎమ్మెల్యే తో చర్చించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,భూక్యా ప్రవీణ్ నాయక్,తాడబోయిన ప్రభాకర్ యాదవ్,వీరబోయిన సంపత్,రసామల్ల నాగేశ్వర్ రావు,తమ్మిసెట్టి వేంకటపతి,కందుకూరి ప్రదీప్,సుధాకర్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గృహ నిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం 17వ వార్షికోత్సవం



వరంగల్ ప్రతినిధి జనవరి 2 నిజం చెబుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లిలో గృహ నిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం 17వ వార్షికోత్సవం గాడేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ యందు సంఘం యొక్క లావాదేవీలను చర్చించడం జరిగింది. మరియు ఈ సమావేశంలో తాపీ మేస్త్రీల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షులుగా బట్టమేకల ఓంకార్ ఉపాధ్యక్షులుగా గాలి సదానందం ప్రధాన కార్యదర్శి దొంగల రమేష్ సహాయ కార్యదర్శి అన్న రవి కోశాధికారి ఎలిమి రాజు ఆర్గనైజర్ అమ్మ శ్రీనివాస్ కమిటీ మెంబర్లు పసునూరి రాములు టేకుమట్ల రాజు ఇమ్మడి సతీష్ కాయిత కుమారస్వామి గాలి బాబు ల ను ఎన్నుకోవడం జరిగింది. తాపీ మేస్త్రీల సంఘం సమావేశమునకు ఎలక్షన్ ఆఫీసర్లుగా మేకల శ్రీనివాస్ జెల్ల సుధాకర్ గాదం సదానందం నూతన కమిటీ ఎన్నిక మరియు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీల సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది

# చెరువుల బలోపేతానికి నిధుల మంజూరు

**- వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 02 (నిజం చెపుతాం)మూడు చెరువులకు 2 కోట్ల 43 లక్షలు జీవో 346 ప్రకారం పెద్దమందడి పెద్ద చెరువుకు 1 కోటి 12 లక్షలు జీవో 344 ప్రకారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి చెరువుకు 76 లక్షలు జీఓ 346 ప్రకారం పెద్దమందడి పెద్ద చెరువుకు 1 కోటి 12 లక్షలు 347 ప్రకారం పెద్దమందడి మండలం వెల్టూరు చెరువుకు 66.50 లక్షలు మంజూరు చేస్తూ జీఓ లను జారీచేసిన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు చెరువుల పటిష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల 43 లక్షల నిధులు మంజూరు చేసింది.పెద్దమందడి మండల కేంద్రంలోని పెద్ద చెరువు బలోపేతం కోసం ఒక కోటి 12 లక్షలను, దొడగుంటపల్లి గ్రామ ఊర చెరువు పటిష్టత కోసం 76 లక్షలు వెల్టూర్ చెరువు పటిష్టత కోసం 66 లక్షల50వేల రూపాయలను మంజూరు చేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఈ చెరువులను పటిష్ట పరచడంతో ఆయా



గ్రామాలకు సంబంధించిన దాదాపు 1500 నుంచి 2000 ఎకరాలకు నిరాటంకంగా సాగునీరు అందించవచ్చునని ఆయన తెలిపారు.అన్నదాతల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేఘన్న అభయహస్తం అందజేత



రేవల్లి మండల రిపోర్టర్ 02 (నిజం చెబుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో శాగల రాముడు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి విషయం చెప్పగా తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన శాగల రాముడు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్పునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఎక్కే వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పిట్టల బాలయ్య, గోవర్ధన్, లక్ష్మయ్య, కృష్ణయ్య, మంగలి కృష్ణయ్య, బాలయ్య, కురుమూర్తి, రాములు తదితరులు పాల్గొన్నారు

# పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 02 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ మరిపెడ నందు పి ఆర్ టి యు టి ఎస్ 2025 మరిపెడ మండల క్యాలెండర్ నుపి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్,రామ్మోహన్, గోరి,శ్రీను,భీమా,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మాల కైంకర్య సేవలో కౌన్సిలర్ దంపతులు

**- ఉంగులం అలేఖ్య తిరుమల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసంలో గోదాదేవి వ్రత మహోత్సవంలో భాగంగా ఈ రోజు విశేషమైనటువంటి సేవ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు ఉంగ్లం అలేఖ్య తిరుమల్ మాల కైంకర్య సేవలో పాల్గొన్నారు మరియు స్వామి వారికి పల్లకి సేవ ఆలయ అర్చకులతో తిరుప్పావై పాశురాలు వేదమంత్రాలతో పుష్పా అర్చన హారతులు ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యలూరి రంగనాథచార్యుల సమక్షంలో గోదాదేవి వ్రత మహోత్సవాలు విశేషంగా నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 02 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి ని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ముఖ్యమంత్రి చాంబర్లో ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ఆయన ముఖ్యమంత్రి కి అందజేశారు.వనపర్తి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా సహకారం అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ను సీఎం చంద్రబాబుకి అందజేసిన అకాడమిక్ డైరెక్టర్లు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. జనవరి 2..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థలకి సంబంధించిన 2025 వార్షిక మ్యాగజైన్ ప్రతిని బుధవారం సీఎం చంద్రబాబుకు సంస్థ అకాడమిక్ డైరెక్టర్స్ ఎ. కృష్ణ, ఎ.రమాదేవి,సీఎం ఆఫీస్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అందజేసినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు తెలిపారు.ఈ సందర్భంగా జి. వి.రావు మాట్లాడుతూ.... నూతన సంవత్సరం సందర్భంగా సీఎం చంద్రబాబును మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్లు కృష్ణ, రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి మ్యాగజైన్అందజేసినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు మోడరన్ మ్యాగజైన్ ని ఆసక్తిగా పరిశీలించి స్టూడెంట్స్ సృజనాత్మకతను మెచ్చుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యా సంస్థల కృషిని సీఎం అభినంధించినట్లు రమాదేవి పేర్కొన్నారు.

# కనీవినిఎరగనిరీతిలో కనుల వైకుంఠంగా బ్రహ్మోత్సవాలు

## - ఘనంగా ముగిసిన తూర్పు తిరుమలేశుని తిరునాళ్లు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి (నల్లమిల్లి రత్నారెడ్డి) జనవరి:2 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా కనివినిఎరగనిరీతిలోజరిగి ఘనంగా ముగిసాయి ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని పవళింపు సేవ వరకు ఈపది రోజులపాటు ఒక సేవ నుంచి ఇంకొక సేవ అత్యద్భుతంగా భక్తులను భక్తి పారవస్యంలోతెలియాడేలాచేశాయి సాయంత్రం చేసిన “మార్పాడి తిరుచ్చి సేవ”, దీపాలంకరణసేవ,ఉయ్యాలసేవ భక్తులను మంత్రాముగ్ధలును చేశాయి, ప్రతిరోజు సాయంత్రం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కోలాట బృందంవారిచే ప్రదర్శింపబడిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదవరోజు ఉదయం స్త్రీమూర్తులచే బిందులతో కోనేరు నుండి తీసుకెళ్లిన జలముతో స్వామివారికి అభిషేకం చేశారు తరువాత అయ్యవారికి చక్రస్థానంచేయించి హాపూర్ణావతి,గోదాదేవికల్యాణంనిర్వహించిన “మహారథంపై” శ్రీవారు గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగారు సాయంత్రం తెప్పోత్సవసేవ, స్వామివారి పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి ఉత్సవాలు ఆజ్ఞాంతం పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు ఈ ఉత్సవాలు జరిగిన తీరును కొనియాడారు, ఆలయ గాలిగోపురానికి ఎదురుగా ప్రతిష్టించిన ఏకశిలా ఆంజనేయ స్వామివిగ్రహం, గజ మోక్ష ద్వారం, ఆలయానికిచుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ, ఈ పది రోజులపాటు ఉదయం, మధ్యాహ్నం,సాయంత్రం ఎంతమంది భక్తులు వస్తే అందరికీ అన్న ప్రసాదం అందించడం.భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంపట్ల.తొమ్మిది రోజులు తొమ్మిది రకాల వాహనాలపై ఆలయం మాఢ వీధుల్లో స్వామివారినిఊరేగిస్తూఅందులోతమకూడాపాలుపంచుకోవడం,





స్వామివారికి జరిగే ప్రతి కార్యక్రమం కనులారాచూసే అవకాశం కలగడం తిరుపతి వెళ్లి అక్కడి స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేరుగా చూడలేని సామాన్య భక్తులకు ఇక్కడ కలగడం తమ పూర్వజన్మ సుకృతమని ఇలాంటి మహాద్భుతం అవకాశాన్ని కలిగించిన స్వామివారికి, ఆలయకమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఇంత వైభవంగా జరగడం చాలా ఆనందదాయకమని ఇది ఏ ఒక్కరి వాళ్ళో అయ్యే పని కాదని ఆ స్వామివారి ఆశీస్సులతో, భక్తులందరి సహాయ సహకారాలతో ఎంతో ఘనంగా జరపగలిగామని మున్ముందు ఆ స్వామివారి ఆశీస్సులతో ఇలాగే కొనసాగిస్తామని ఈ ఉత్సవాలకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ం

# అట్టహాసంగా.. ఎమ్మెల్యే పంతం నానాజీ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 2 :- నూతన సంవత్సర పురస్కరించుకుని బుధవారం గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారి స్వగృహం వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీ నాయకులు. కార్యకర్తలు. జనసైనికులు,అభిమానులు .. అధికారులు.వేలాదిగా తరలివచ్చారు.. వీరు అంతా ఎమ్మెల్యే నానాజీ గారిని పూల బొకేలు,గజమాలలు, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ గారు మాట్లాడుతూ ప్రజలంతా పూర్తి ఆనందంగా, ఆరోగ్యంగా కలిసిమెలిసి జీవించాలని కోరారు.. సీఎం చంద్రబాబు గారు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు,బిజెపి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జన రంజకపాలన కొనసాగుతుందన్నారు.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నారు.. కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వచ్చిన వారందరికీ బ్రేక్ ఫాస్ట్ , స్వీట్స్, కేక్స్, ఫ్రూట్స్ అందించి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు..

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు...

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నిజం బ్యూరో( రామరాజు) జనవరి 2:- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ఆక్సిజన్ ప్లాంట్, గైనిక్, మెటర్నిటీ, చిన్న పిల్లలు వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసుతి వార్డులో వైద్య సేవలు పొందుతున్న మహిళతో మాట్లాడి హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు, వైద్యుల ప్రవర్తన, భోజన వసతి వంటి వివరాలను ఆరా తీశారు. అనంతరం లంపకలోవ మీదుగా వేములపల్లి చేరుకుని గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలను పరిశీలించారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి నూతన పాఠశాల భవనం నిర్మాణ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఉత్తరకంచి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి దినం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రత్తిపాడు మండలంలో మంచి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గౌరవ ప్రత్తిపాడు శాసనసభ్యులు సూచనలు మేరకు ప్రత్తిపాడు మండలానికి సంబంధించి వివిధ గ్రామాలను ఆనుకుని ఉన్న గిరిజన ఆవాసాలకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రధానంగా గోకవరం, లంపకలోవ నుంచి రౌతుపాలెం, వేములపాలెం, పెద్దిపాలెం నుంచి ఉత్తరకంచి ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వేములపాలెంలో 1969 లో నిర్మించిన ఎంపీపీ స్కూల్ కు సంబంధించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పంపించి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా.



ఎస్.స్వప్న, ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డా.డి. సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్. కుమార్ బాబు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డా.యశస్వీ కొండేపూడి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛనుదారులకు అనువుగా పింఛన్ల పంపిణ...

## - స్పౌజ్ కేటగిరీ పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 2:పింఛనుదారులకు అనువుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ చేయడమే తెలుగుదేశం,జనసేన,భాజపా ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో టిడిపి కార్యాలయంలోస్పౌజ్ కేటగిరీ జగ్గంపేటలో కోరుమిల్లి రాజేశ్వరి, కింతాడ పార్వతి, ముగ్గ ముత్యాలమ్మ, దురుపూడి రత్నం తదితరులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పింఛన్లు ఎక్కువమందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి, పింఛన్ల పంపిణీలో స్పౌజ్ కేటగిరీ తీసుకొచ్చిందన్నారు.ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేయాలనే స్పౌజ్ కేటగిరీ విధానాన్ని ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కేటగిరీలో జగ్గంపేట టౌన్ కు 4 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.శ్రీకాకుళం పర్యటనలో భాగంగా నవంబర్ నెలలో ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా స్పౌంజ్ కేటగిరీ డిశంబరు నెల నుండే అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నవంబరు 1 తేదీ నుంచి డిశంబర్ 15 వ తేదీ వరకూ స్పౌజ్ కేటగిరీలో రాష్ట్రంలో 5402 మంది వితంతువులకు 4 వేల రూపాయల చొప్పున పింఛను అందించడం జరిగిందని చెప్పారు.అంతేకాకుండా వివిధ కారణాలతో గత మూడు నెలల కాలంలో రాష్ట్రంలో పింఛన్లు తీసుకోలేని వారికి మూడు,రెండు నెలల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, బిజెపి జగ్గంపేట ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, బచ్చల సుధీర్, పంచాయతీ కార్యదర్శి రాజన్ రాజు, సత్యం రాజా, పంచాయతీ



సిబ్బంది సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణం చెందిన మాజీ సైనికుడు జోషి బాబుకు జోహార్లు....

## - మాజీ సైనికుల సంక్షేమ సంఘం, మరియు గ్రామ అంబేద్కర్ యూత్



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల మండలం కొండుబోట్లపాలెం గ్రామంలో ఆకాల మరణం చెందిన మాజీ సైనికుడు జాలాది జోషి బాబు పార్థివదేహం పై మువ్వన్నెల జెండా కప్పి, పూల మాలలు తో ఘనమైన నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసి అన్ని విషయాలలో అండగా ఉంటాము అని భరోసా ఇస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంధ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఎమినేనీ చిన తిరుపతి రావు, అబ్దుల్ రజాక్, %జనం% కృష్ణా రావు, బక్కా రామకృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, కే ఆంజనేయులు, షేక్ నిజాముద్దీన్, పీటా సారథి, బొలగాని శ్రీనివాసరావు, ధర్మా రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణా మొదలగు మాజీ సైనికులు మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు గ్రామ అంబేద్కర్ యూత్ జాలాది జోష్ బాబుకు ప్రత్యేక ఘన నివాళి అర్పించడం జరిగింది

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై హర్షం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) జనవరి 2.నిజం చెపుతాం న్యూస్..ప్రభుత్వం జూనియర్ కాలేజీలలో మధ్యాహ్నం భోజనం అమలుపై పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సిద్దూ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించమని, ఆ పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్రంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఉమ్మడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నారని. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న బడుగు, బలహీన, అణగారిన పేద వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఈ పథకం మేలు చేస్తుందని.గత ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయమన్న అమలు చేయలేదని. ఉమ్మడి కూటమి తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తున్నందుకు ధన్యవాదములలు తెలిపారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కాలేజీలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

# కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలు



## - ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డీఎస్పీ శ్రీహరి రాజు

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు)జనవరి 2:- కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీస్ వారి ఆదేశాల మేరకు స్థానిక గోకవరం రోడ్డులో గల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జగ్గంపేట సీఐ వై ఆర్ కె ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సై లు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ నేతృత్వంలో నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎస్ డి పి ఓ శ్రీహరి రాజు ముఖ్య అతిథిగా లు హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేశారు. అనంతరం ఎస్ డి పి ఓ మాట్లాడుతూ 2025 న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున గ్రామీణ క్రీడా పోటీలను ఏర్పాటుచేసిన సీఐ , ఎస్ ఐ లను అభినందించారు. ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వ సూచనలతో జగ్గంపేట సీఐ,ఎస్ఐ వై ఆర్ కె , ఎస్ ఐ లను ఆయన అభినందించారు. లిక్రీడా పోటీలకు ఓటమి ఉండదని ఒకసారి విజయం సాధించడం మరోసారి అపజయం పొందడం పరిపాటి అని అది నిజ జీవితంలో కూడా వర్తిస్తుందని ఓటమి చెందిన మరోసారి మళ్లీ విజయంతో ముందుకు సాగుతామనిలి అన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 2 :-..కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గారి కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో సుమారు 14 మంది కి 14 లక్షల 5 వేల 479 రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్ లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ, ఆర్థిక భారంతో ఉన్న ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జనవరి 2 :-3వ రోజు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షకు హాజరైన 268 మంది అభ్యర్థులు.తదుపరి పరీక్షకు అర్హత సాధించిన 185 మంది అభ్యర్థులు.పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు, ఈ రోజు కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో మొదటి రోజు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు స్వయంగా పర్యవేక్షించారు.

# టీటీడీ చైర్మెన్ బి ఆర్ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన రేఖ..

## - రేఖ చారిటబుల్ ఫౌండేషన్ చైర్పర్సన్ డా. రేఖ బోయలపల్లి



తుంగతుర్తి ప్రతినిధి జనవరి 2 నిజం చెపుతాం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల (ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ) విజ్ఞాపన లేఖలను అనుమతించడానికి కృషిచేసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెల్పిన రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీమతి రేఖ బోయలపల్లి.తెలంగాణ ప్రజలకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో వందల సంవత్సరాలుగా విడదీయరాని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, తెలంగాణ నుంచి ప్రతి రోజూ వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, ఈ సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి రాసిన లేఖలో గుర్తుచేశారు. గత సంప్రదాయం ప్రకారం తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే విజ్ఞాపనల మేరకు స్వామి వారి దర్శనానికి, ఆర్జిత సేవలకు అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి , చంద్రబాబు నాయుడు రాసిన లేఖలో కోరినట్లు ఆమె పేర్కొన్నారు

# మదీనా తుల్ ఉలూమ్ మదర్సా స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలి

**- కోదాడలో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మిక, సామాజిక విద్యా కేంద్రంగా విరాజిల్లుతున్న మదీనా తుల్ ఉలూమ్ మదర్సా-**
**- జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనం-**
**- జనవరి 5న భారీ బహిరంగ సభ-**
**- మదీనా తుల్ ఉలుమ్ మదర్స స్వర్ణ ఉత్సవాలకు హాజరుకానున్న ఆధ్యాత్మిక గురువులు-**



కోదాడ, జనవరి 02(నిజం చెపుతాం) కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం లో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మికంగా, సామాజికంగా విరాజిలుతున్న మదీనా తుల్ ఉలుమ్ మదర్సా స్వర్ణోత్సవాలను జనవరి 4,5 తేదీల్లో జయప్రదం చేయాలని విద్యాసంస్థ వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రీ రషాది, మౌలానా అహ్మద్ నద్వి లు పిలుపునిచ్చారు. గురువారం మదర్సాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు ఆధ్యాత్మిక విద్యతోపాటు సాధారణ విద్యను కూడా ఎటువంటి ప్రభుత్వ సహాయం లేకుండా గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని నాటినుండి నేటి వరకు వందలాది మంది పేద విద్యార్థులు ఆధ్యాత్మిక గురువులుగా ఉర్దూ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలుగా ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. ఉచిత విద్యత పాటు ఉచిత వసతి సదుపాయాలను కల్పించామన్నారు స్వర్ణోత్సవాల సందర్భంగా 50 ఏళ్లుగా పాఠశాల నుండి హాఫీజ్ కోర్సులు పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనము సన్మాన కార్యక్రమం జనవరి 5వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి ఆధ్యాత్మిక గురువులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక గురువులు ముస్లిం సహోదరులు ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ మౌలానా అహ్మద్ నద్వి, మౌలానా హమీద్, షేక్ నిజాం, అబ్దుల్ ఖాదిర్, ఉబేద్ రహమాన్, రఫిక్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దోజు చంద్రకళ కి నివాళు లర్పించిన నేషనల్ జిమ్ సభ్యులు



హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని 13వ వార్డు అంబేద్కర్ కాలనీలోని గల పెద్దోజు రాము అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సిఆర్పిఎఫ్ తల్లి అయినటువంటి పెద్దోజు చంద్రకళ అనారోగ్యంతో మృతి చెందినారు వారి అకాల మరణాన్ని చింతిస్తూ నేషనల్ జిమ్ సెంటర్ తరపున నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్ రవి నాయక్ 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ జడ అంజి యాదవ్ ఉదారి శ్రీను గండూరి రాజు ఐల వీరయ్య తమిళ్ రాజు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించినారు

# బ్రహ్మకుమారిస్ క్యాలెండర్ను ఆవిష్కరించిన వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూస్ బ్రహ్మకుమారిస్ మఠంలో బ్రహ్మకుమారిస్ క్యాలెండర్ ఆవిష్కరించిన వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబ్రహ్మా కుమారీలు ("డాటర్స్ ఆఫ్ బ్రహ్మ")) అనేది 1930లలో హైదరాబాద్, సింధ్లో ఉద్భవించిన ఒక ఆధ్యాత్మిక ఉద్యమం అని,లేఖరాజ్ కృపలానీచే స్థాపించబడిన ఈ సంస్థ, జాతి, జాతీయత, మతం మరియు లింగంతో సహా మానవ శరీరంతో ముడిపడి ఉన్న లేబుల్లకు అతీతంగా ముందుకు వెళ్లడం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుందని,ఇది ఆత్మలుగా గుర్తింపు అనే భావనను తెలియజేస్తుందనీ, శరీరాల కంటే వారు ఆత్మ-స్పృహ"గా సూచించే దాని చుట్టూ కేంద్రీకృతమై ప్రపంచ సంస్కృతిని స్థాపించడం దీని లక్ష్యం. ఈ సంస్థలోని సభ్యులు అన్ని ఆత్మలు స్వభావరీత్యా మంచివారని మరియు భగవంతుడు అన్ని మంచితనాలకు మూలమని నమ్ముతారు, ఆధ్యాత్మిక చింతనకు బ్రహ్మకుమారీలకు మించినది లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సంఘ సభ్యులు గుడిపాటి అనిల్, పోలిశెట్టి యాదగిరి, సంగేపు మాలాద్రి నాయకులు దొంగరి మంగమ్మ వీరారెడ్డి, వెలిదండ వీరారెడ్డి ,సులువ చంద్రశేఖర్ పగిడి నాగేంద్రబాబు, పార సాయి నాయుడు, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై అమాలి కార్మికులు నిరవధిక సమ్మె

హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై అమాలి కార్మికులు రెండవ రోజు సమ్మెను కొనసాగిస్తున్నారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్స్ సప్లై అమాలి కార్మికుల వారి సమస్యలపై నిరవధిక సమ్మె కు పిలుపునివ్వడం జరిగింది అని అందులో భాగంగా హుజూర్నగర్ లో సివిల్ సప్లై హమాలీలు గోదాం ముందు రెండో రోజు సమ్మెను కొనసాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సర కోసారి కూలి రేట్లు పెంచిదని గతంలో ప్రతి బస్తాకు 26 రూపాయలు చెల్లించారని నూతనంగా 2024 ఒప్పందం.ది 4.10.2024 నాడు కార్మిక సంఘాల నాయకులు సివిల్ సప్లై కమిషనర్ కూర్చొని చర్చల ద్వారా జరిగిన ఒప్పందం ఒక బస్తాకు 29 రూపాయలు దసరా పండుగ సందర్భంగా యూనిఫాం స్వీటు బోనసు బట్టలు కుట్టు కూలి మహిళలకు యూనిఫామ్ చెల్లిస్తామని కూడాఒప్పందం జరిగినా ఒప్పందం ప్రకారం జీవోను విడుదల చేయకుండా అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి సమ్మెను నివారించి కార్మికులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అమాలి కార్మికులు బానోతు సైదులు పండగ ఎంకన్న పానుబోతు గోపి ఏ బాలాజీ బానోతు బిక్షం జెట్టి వెంకన్న చక్రాల ఎంకన్న గొల్ల గోపు వీరేశం ములకలపల్లి రాము గొల్లగోపు లింగమ్మ తదితరులు పాల్గొన్నారు




# శ్రీ వేణుగోపాల సీతారామస్వామి దేవస్థానం లో ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూస్ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు హుజుర్నగర్ పట్టణ ప్రముఖులకు భక్తులకు శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా :08-01-2025 రోజున ఉదయం 05-00 గంటలకు జరుపబడు శోభాయాత్రను వైభవంగా నిర్వహించుటకు తగు ఏర్పాట్లు చేయుటకు తేది: 03-01-2025 శుక్రవారం ఉదయం 11-00 గంటలకు దేవాలయం నందు పుర ప్రముఖులు భక్తులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున తమరు ఇట్టి సమావేశమునకు తప్పక విచ్చేసి తమ సలహాలుసూచనలు ఇచ్చి ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేయగలరని కోరడమైనది.ఇట్లు:- గుజ్జుల కొండారెడ్డి కార్యనిర్వహణాధికారి, అర్చకులు, స్థానాచార్యులు మరియు ఆలయ అభివృద్ధి సమితి.

# శూన్యం పాడు గ్రామంలో బోరు వేయించిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీమా నాయక్

పాలక వీడు జనవరి 2,( నిజం చెపుతాం న్యూస్): పాలకవీడు మండలంలోని శూన్యంపహాడ్ గ్రామంలో మంచినీటి ఇబ్బందులు తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామావత్ నీమా నాయక్ తన స్వంత ఖర్చుతో బోర్ వేయించి మోటార్ ఏర్పాటుచేయాలని సంకల్పించి గురువారం బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కాపు భీమా నాయక్ ,గోల్య ,బొడ్కామాజీ సర్పంచ్ బీక్యా ,మాజీ ఉపసర్పంచ్ లు చీన, [illegible] సొసైటీడైరెక్టర్శంకర్,గ్రామపార్టీఅధ్యక్షుడుకేశ్య,దేశ్య,మీత్య,సంగ్మాన్,తప్రియా,నంద,బిచ్చ,మిడతపల్లివెంకటి,సైదమంజ్యశ్రీను,బాలు,నవవత్రవి,కృష్ణ,వెంకానిక్బాబు,అశోక్,రాము ,నాగు,సైదులు,తదితరులు పాల్గొన్నారు.



# దర్గా అభివృద్ధికి 85 లక్షలు మంజూరు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



పాలక వీడు జనవరి 2 ( నిజం చెపుతాం న్యూస్): పాలక వీడు మండలం జాన్ పహాడ్ దర్గా ఊర్సు ఉత్సవాలు జనవరి 24 -2025 నుండి ప్రారంభం కానున్నాయ్ ఈ సందర్భంగా గత సంవత్సరం 2024 ఉర్సు ఉత్సవాలకు విచ్చేసి నాడు వాగ్దానం చేసిన విధంగా జాన్ పహాడ్ దర్గా అభివృద్ధికి రూ 85 లక్షల రూపాయలు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన నియోజకవర్గ నిధుల నుండి మంజూరు చేశారు ఈ అభివృద్ధి పనులు ఈ నెల జనవరి 24 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ రోజు జనపహాడ్ దర్గాలో పూజలు చేసి పనులు ప్రారంభించినారు దర్గా అభివృద్ధికి 85 లక్షలు మంజూరు చేసినందుకు గాను మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారులి

# పెంచిన కూలీ రేట్ల జి ఓ ను అమలు చేయాలి



## - ఏఐ టి యు సి జిల్లా నాయకులు శ్యాంసుందర్ రాజారాం నాయక్

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 2 నిజం చెపుతాంసివిల్ సప్లై హమాలీ కు పెంచిన కూలీ రేట్ల జి ఓ ను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్ సుందర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాజారామ్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఏ ఐ టి యు సి పిలుపు మేరకు తుంగతుర్తి సివిల్ సప్లై హమాలీ యూనియన్ గోదాం అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్యఆధ్వర్యంలో నిర్వధిక సమ్మెను నుద్దేశించి సివిల్ సప్లై జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకురి శ్యాం సుందర్ ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. రాజారామ్ లు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు కమిషనర్ మధ్యలో జరిగిన ఒప్పందంలో పెంచిన కూలీ రేట్లను అమలు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుల రేట్లు జి ఓ అమలు చెసి ఏరియల్ అమలుచేసి రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై హమాలీ లు ఎం. వెంకన్న లక్షమయ్య వీరస్వామి అవిలైయ్య ఎల్లయ్య సురేష్ రవి రమేష్ వెంకన్న హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రావెళ్ల కృష్ణారావు

కోదాడ, జనవరి 02(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో, పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలని సూచించారు. కోదాడ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న రావెళ్ల కృష్ణారావు ను అభినందించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకుపోవాలని సూచించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జర్నలిస్ట్ గాంధీ కుటుంబానికి అండగా ఉంటాం

## - కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు



కోదాడ, జనవరి 02(నిజం చెపుతాం)ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. గత కొన్ని రోజుల క్రితం గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో దశదినకర్మలో పాల్గొని పుల్లయ్య చిత్రపటానికి రఘు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీని పరామర్శించి అధైర్యపరవద్దని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బంక వెంకటరత్నం, పూర్ణచంద్రరావు, నాయిని మల్లయ్య, రాయలవెంకన్న, ఎస్కే సుభాని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్...



శేరిలింగంపల్లి, జనవరి 02 ( నిజం చెపుతాం ) : – మియాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల కృష్ణ పటేల్ ఇంట్లో గురువారం జరిపిన శ్రీ సత్యనారాయణ వ్రతం కు హాజరై వ్రత కార్యక్రమం అనంతరం తీర్ధ ప్రసాదాలు తీసుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, నరేందర్ గౌడ్, అశోక్ గౌడ్,సురేంద్ర గౌడ్, మన్నె విజయ్ ముధిరాజ్, కాళయ్య ముధిరాజ్ తదితరులు పాల్గొనారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు...

### - జనగామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.



జనగాం జిల్లా జనవరి 2( నిజాం చెపుత్తం ):జనగామ పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు భారీ ఎత్తున జరిగాయి. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఎనిమిది మండలాలు, రెండు మున్సిపాలిటీల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో చంపకల్స్ ఆసుపత్రిలో పేషెంట్లకు మరియు వృద్ధులకు పండ్లు మరియు చేశారు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ %ం% వారాహి హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చెంచారపు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమం మరియు కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. అనంతరం 30 వార్డులో బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 15వ వార్డులో మల్లోజు గిరి బాబు,సిద్ధం శివ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. 19 వ వార్డులో కేక్ కటింగ్ మరియు నూతన వస్త్ర దుకాణం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. తన పుట్టినరోజు సందర్భంగా వేలాది సంఖ్యలో శు భాకాంక్షలు తెలిపిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరియు మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు ప్రజాప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ , పిఏ సి ఎస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ బర్డ్డే నీరటి వాసు





### - పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 2 పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ నీరటి వాసు కి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు పటేల్ రోడ్డుకు చెందిన కాంగ్రెస్ యువ నాయకులు నీరటి వాసు తన పుట్టిన రోజు సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా నువ్వు ఆశించిన ప్రతీది నీకు సిద్ధించాలని, నీకు ఆనందం, విజయాలు కలగాలని, నిండునూరేళ్లు సుఖసంతోషాల మధ్య జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలకు తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తూ రాజకీయాల్లో సైతం రాణించాలని నీరటి వాసుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు బస్వం అప్ప, గద్దం శ్రీనివాస్ యాదవ్, మంగ మధు, నల్లమోని శ్రీధర్, నక్క బాలరాజ్, జంగారి రవి, రాజమోని నర్సింగ్,

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - డీఎస్పీ ఎన్ లింగయ్య.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 02 ( నిజం న్యూస్)జిల్లాలో జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్–11 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎస్పి నల్లపూ లింగయ్య తెలిపారు. ఆపరేషన్ స్మైల్–11 కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వివిధ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ శాఖాల వారీగా నిర్వహించే విధుల గురించి చర్చించి తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్–11 కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అందుకు కట్టుబడి పని చేయాలని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం మరియు ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, హొటళ్ళు మరియు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. గల్లంతై బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాదులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్య అని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల హక్కులను కాపాడుతూ, వారి భవిష్యత్తు మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ఐ లు మురళీ, సునిత, డి ఈ ఓ. గోవిందరాజులు, సి డబ్ల్యూ సి మెంబర్ యాదయ్య, డి సి పి ఓ. తిరుపతయ్య, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ నరసింహ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. నరసింహ రావు,లేబర్ ఆఫీసర్ తిలక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### - ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 2 ( నిజం చెబుతాం)బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లంభర్తి కి 31%ర్% డిసెంబర్ 2024, ఉప్పల్ జిహెచ్ఎంసి మైదానంలో జరిగిన మద్యంతో కూడిన ప్రైవేటు ఈవెంట్ ఆర్గనైజర్ కి అనుమతి ఇచ్చినందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు జిహెచ్ఎంసి కమిషనర్ కిల్లంభర్తికి వినతి పత్రం అందజేశారుఉప్పల్ మున్సిపల్ మైదానం ఎప్పుడు కూడా మద్యంతో కూడిన కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వలేదని ఈసారి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ మద్యంతో కూడిన ప్రైవేటు ఈవెంట్ ఆర్గనైజర్ కి అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తులకు ఈవెంట్ల పేరుతో మద్యం అమ్మకాలకి ప్రభుత్వ స్థలాలను కేటాయించొద్దని కోరుతూ, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో ఎన్నడూ కూడా ఉప్పల్ మున్సిపల్ మైదానంలో స్పోర్ట్స్ స్కూల్ కల్చరల్ ఆక్టివిటీస్ ధార్మిక కార్యక్రమాలకు తప్ప ఎన్నడూ కూడా మద్యంతో కూడిన ఈవెంట్లకు అనుమతి ఇవ్వలేదని మరి ఇటువంటి చర్యలకు పాల్పడిన డిప్యూటీ కమిషనర్ ని వెంటనే సస్పెండ్ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లం భర్తీ ని కోరిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకుడు జెల్ల రమేష్ గౌడ్



మాడ్గుల జనవరి 02( నిజం చెపుతాం): మాడ్గుల మండలం పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు జెల్ల రమేష్ గౌడ్ కొత్త ఏడాది సందర్భంగా హైదరాబాదులోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్టు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు జెల్ల రమేష్ గౌడ్ చెప్పారు.

## మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అసమర్థ మల్లారెడ్డి గద్దె దిగాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఎమ్మెల్యే కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 2 (నిజం చెబుతాం)హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో భాగంగా షామీర్పేట, మేడ్చల్ వరకు మెట్రో రైలును పొడగింపు అంశంపై విలేకరుల సమావేశంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అసమర్థుడు మల్లారెడ్డి కేవలం తన ఆస్తుల పరిరక్షణ కొరకు ప్రభుత్వాలతో లాలూచీ పడుతున్నాడు..నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు అభివృద్ధి పట్టని మల్లారెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి..కాంగ్రెస్ ప్రభుత్వము మెట్రో రైలును షామీర్పేట మేడ్చల్ వరకు విస్తరిస్తామని దానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం వార్తలను చూడడం జరిగింది.నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల వారికి ప్రతినిత్యం వహించాల్సిన మల్లారెడ్డి ఘట్కేసర్ కీసర వంటి ప్రాంతాలకు మెట్రో విస్తరించాల్సిన అంశాన్ని ఏనాడు ప్రస్తావించకపోవడం హేయనీయం,37 సాంకేతిక కళాశాలను, పోచారం ఐటి హబ్ లక్షలాదిగా నివసిస్తున్న ఫిర్జాదిగూడ బోడుప్పల్ జంట మున్సిపాలిటీలు విస్తరించి ఉన్న ఘట్కేసర్ ప్రాంతానికి మెట్రో రైలు సదుపాయం కల్పించే విషయంలో సీత కన్ను చూపడం దుర్మార్గం..అదేవిధంగా ఈసీఐఎల్ లో మొదలుకొని కీసరగుట్ట వంటి విశిష్టమైన దేవాలయాల కు ప్రతినిత్యం లక్షలాదిమంది ప్రయాణికులు భక్తులు ప్రయాణం సాగించే మార్గాన్ని కూడా విస్మరించడం వారి కపట బుద్ధికి నిదర్శనం..ఉమ్మడి కీసర ఘట్కేసర్ మండలాల కాంగ్రెస్ నాయకులకు కూడా ఈ విషయంపై మాట్లాడకుండా నిమ్మకు నేరెత్తినట్టుగా ఉండడము సరైనది కాదు. ఇప్పటికే తూతూ మంత్రంగా డిపిఆర్ తయారీకి ఆదేశాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు కీసర ఘట్కేసర్ ప్రాంతాల విషయంలో కూడా ప్రాజెక్టు రిపోర్ట్ కొరకు ఆదేశాలు ఇవ్వాలి...

## ఇర్విన్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మాడ్గుల జనవరి 02 ( నిజం చెపుతాం): మాడ్గుల మండలం ఇర్విన్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేసినట్టు బిజెపి నాయకుడు దామర్ల అశోక్ తెలిపారు. ఈ మేరకు బిజెపి నాయకులు రైతులతో కలిసి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 6000 రూపాయల నుండి ఏడాదికి 10వేల రూపాయలకు పెంచిన సందర్భంగా ఇర్విన్ లో గ్రామ పంచాయతీ ఆవరణం వద్ద రైతులతో కలిసి బిజెపి నాయకులు ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కరోనా సమయంలో కష్టకాలంలో ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వెనుకంజ వేయకుండా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏడాదికి జమ చేసే 6000 రూపాయలను ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా రైతు ఖాతాలో జమ చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏడాదికి జమ చేసే ఆరువేల రూపాయలనుండి 10 వేల రూపాయలకు పెంచడం హర్షదాయకం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లకాసుల పెద్దయ్య యాదవ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదాసు వెంకటయ్య గౌడ్,దామర్ల అశోక్,పేర్ల హరీష్ రెడ్డి,ఇర్వెంటి భూపేష్ చారి,జవాజి శంకర్, అంతిరెడ్డి రాజురెడ్డి,రమేష్, శివ,మల్లేష్ వీరితో పాటు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోహత్యలు అపకపోతే తాగిన మూల్యం చెల్లించకతప్పదు

### - ఏనుగు సుదర్శన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 2 (నిజం చెబుతాం)తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఎవరున్నా స్టీరింగ్ తమ చేతిలో ఉందని ఎంఐఎం పార్టీ ప్రతీసారి నిరూపించే ప్రయత్నాలు ఇక ముందు సాగనిచ్చే ప్రసక్తి లేదన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,స్థానిక ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడే ప్రయత్నం చేసిన గో రక్ష భజరంగ్ దళ్ కార్యకర్తలను ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రియాస్ ఆయన అనుచరుల వీరంగంతో పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన అంశంపై బుధవారం రాత్రి నుండి పోలీస్ స్టేషన్ లో బైఠాయించి వారిని విడిచిపెట్టే వరకు భీష్మించుకు కూర్చున్న ఆయన,వారి విడుదల తరువాత మాట్లాడుతూ...వరంగల్ రహదారిలో గోవుల అక్రమ రవాణాదారులకు సింహ స్వప్నం భజరంగ్ దళ్ రాష్ట్ర నాయకుడు పవన్ రెడ్డి వారి బృందాన్ని వందల సార్లు నిర్బంధించిన ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న వారిపై ఈగ వాలినా సహించేది లేదు.గోవధపై రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నపటికీ ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు నిస్సిగ్గుగా ఒక వర్గానికి అనుకూలంగా పనిచేయడం సిగ్గుచేటు.రాష్ట్రంలో బిజెపియేతర ఏ ప్రభుత్వం ఉన్నా ఆ ప్రభుత్వాల స్టీరింగ్ తమ చేతిలో ఉందని ప్రభుత్వ అధికారాలు పట్ల,పోలీస్ స్టేషన్లలో ఎంఐఎం నేతలు వారి అనుచరులు గుండాయిజాన్ని ఎంత మాత్రం సహించబోము.భారతదేశ హిందూ సమాజం యొక్క అంతరాత్మ గోమాత ఆ విషయంలో రాజీలేని పోరాటమే మా పంథా....హిందూ సమాజ సహనాన్ని చేతకాని తనంగా భావిస్తే తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది...పోలీసులు కూడా చట్టాన్ని అమలు చేసే క్రమంలో ముఖ్యంగా గోవుల అక్రమ తరలింపు అరికట్టలేక చోద్యం చూడడం వల్లనే సమాజంలో హిందువులు తమ బాధ్యతగా వాటి తరలింపును అడ్డుకోవాల్సిన పరిస్థితి..కాబట్టి పోలీసులు తమ విధులు నిర్వహించకుండా రాజ్యాంగం చట్టాలు అమలు చేయాలనే ప్రయత్నం చేస్తున్న భజరంగ్ దళ్ లాంటి సంస్థల కార్యకర్తలను బయ భ్రాంతులకు గురి చేయడం మానుకోవాలి.హిందువుల కొరకు పెద్ద ఎత్తున స్పందించిన వారందరికీ ధన్యవాదాలు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 02 (నిజం న్యూస్) గత 21 రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు ధర్నా సెంటర్ దగ్గర సమ్మెకు బైఠాయించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంగళవారం పి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె జి బి వి,మండల విద్య వనరుల కేంద్రాలలో,అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల లో,భవిత కేంద్రాలలో ,ఉన్నత పాఠశాలలో చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నరని తమను విద్యాశాఖలో విలీనం చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 23 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె కొనసాగిస్తున్నారని వారితో రెండు రోజుల క్రితం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో జరిగిన చర్చలు విఫలామయ్యాయని, అందుకే మళ్లీ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారని వారికి పి ఆర్ టి యూ పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ నాయకులు శ్రీనివాస్,రఘువీర్, తిప్పన్న,ఫజల్,విజయకుమార్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వేమూరి రాధాకృష్ణకు నూతన సంవత్సరపు వీరబోయిన రజిత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 2 ( నిజం చెబుతాం )శుభాకాంక్షలు తెలిపిన బుధవారం ఆంధ్రజ్యోతి పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ ని నూతన సంవత్సరం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత గారు.

# నెహ్రూ కప్ లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం



భద్రాచలం జనవరి 02 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రూ కప్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం నాడు జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్.భద్రాచలం.డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి.ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు.ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు.భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని ప్రముఖ వ్యాపారవేత్త కే ఎన్ ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు.మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టుపై డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు ఇప్పుడంటే కుదరలేదు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు.ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగుదేశం పార్టీమహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.**

**- బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.**

**- జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్ ఎక్స్ ఐలో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం,పాల్వంచ,భద్రాచలం,ఇల్లందు,మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ ఎక్స్ ఐ కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్- ఎక్స్ ఐ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ ఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో,హొటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్,ఆపరేషన్ స్మైల్ పోలీస్ నోడల్ ఆఫీసర్ డిఎస్పి అబ్దుల్ రెహమాన్ డి.ఎస్.పి డిసి ఆర్ బి మల్లయ్య స్వామి గౌడ్ , టీఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్, డి




డబ్ల్యు ఓ స్వర్ణలత లెనినా సి డబ్ల్యు సి సభ్యులు అంబేద్కర్,సాదిక్ పాషా,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్,నాగరాజు,యేసుపాదం, శాస్త్రి, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సైలు రమాదేవి,రాకేష్,తిరుపతి,నాగబిక్షం,రామకృష్ణ,సూర్యం,డివిజన్ వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది,ఆపరేషన్ స్మైల్-ఎక్స్ ఐ టీంలు పాల్గొన్నారు.

# ఎం.పీ పోరిక బలరాం నాయక్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన తాండ్ర వెంకటేశ్వర్లు...



భద్రాచలం జనవరి 02(, నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నూతన సంవత్సర సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు మరియు ప్రస్తుత మహబూబాద్ ఎం.పీ. పోరిక బలరాం నాయక్ స్వగృహం లో కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భద్రాచల ప్రాంతానికి గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ ఉండేదని, ఆ కాలేజీ ద్వారా పేద బడుగు బలహీన గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులకు బాటలు వేసేదని, గత సమయంలో భద్రాచల ప్రాంతానికి చెందిన పాలిటెక్నికల్ కాలేజీ, విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ లకు వెళ్ళటం వలన, భద్రాచల ప్రాంతానికి గవర్నమెంట్ పాలిటెక్నికల్ విద్య దూరమైందని తెలియజేశారు ఎంపీ కి తెలిపారు.ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులకు బడుగు బలహీన గిరిజన విద్యార్థులకు టెక్నికల్ విద్యని అందించే విధంగా, గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ భద్రాచల ప్రాంతానికి మంజూరు ఇప్పించవలసిందిగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తాండ్ర నరసింహారావు కోరారు.ఈ విషయంపై స్పందిస్తూ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా భద్రాచల ప్రాంతానికి పాలిటెక్నికల్ కాలేజీ మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి...
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.
- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి .సీతాలక్ష్మి.
- ఐద్వా ఆధ్వర్యంలో క్రాంతి విద్యాలయంలో డిబేట్ కాంపిటీషన్

భద్రాచలం జనవరి 02 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపైపోరాడాలనిఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జిల్లాప్రధానకార్యదర్శియం.జ్యోతిఅన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రాంతి విశ్వవిద్యాలయం నందు "మహిళల విద్య-సావిత్రిబాయి పూలే కృషి" అంశంపై డిబేట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, మాట్లాడుతూ మహిళలకు విద్యా అవసరం యొక్క ప్రాధాన్యతను గమనించిన సావిత్రిబాయి పూలే అనేక అవమానాలు భరించి మహిళకు విద్య నేర్పించేందుకు కృషి చేసిందని, ఆనాడు ఉన్న మూఢాచారాలకు,బాల్యవివాహాలకు,సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె తన భర్త జ్యోతిబాయ్ పూలేతో కలిసి సంస్కరణ ఉద్యమంలో పాల్గొన్నదని అన్నారు. ఆమె కుల వ్యవక్షతకు వ్యతిరేకంగా, మహిళ హక్కుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిందని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి.ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీతాలక్ష్మి.అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ నిర్వహించిన డెబిట్ కాంపిటీషన్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నేడు విద్య అనేక కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో మహిళలు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.. సమాజాభివృద్ధిలో మహిళల విద్య కీలకమైనదని ఆమె అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేస్తున్న కృషికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ నాదెళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఏ. జె.




గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ దేవి గద్దం నాగలక్ష్మి, డి .అశ్విత తదితరులు పాల్గొన్నారు. డెబిట్ కాంపిటీషన్ కు న్యాయ నిర్ణేతలుగా పూర్ణిమ,గౌతమీలువ్యవహరించారు.కాంపిటేషన్లో విజేతలుగా నిలిచిన వారికి ఐద్వా పట్టణ కమిటీ తరఫున షీల్డ్ లు బహుకరించడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికలలో ఇచ్చిన హామీలు ఎక్కడ

**- రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలి**

**- పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్**

పాలేరు జనవరి 2 నిజం చెపుతాం న్యూస్,,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు ఈరోజు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం తూమాటి గంగాధర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానా లను అన్నిటినీ అమలు చేయాలని ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్న ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన కోరారు పాలేరు డివిజన్ లో రైతు పండించిన చెరుకు టన్ను కు 5000 రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత తీవ్రమయ్యాయని రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్ని అంటాయి అని అన్నారు దేశ చరిత్రలో ఎప్పుడు లేని స్థాయికి మోడీ పాలనలో నిరుద్యోగ్యం మహిళలపై దాడులు కులం దురంకరణ దాడులు పెరిగాయని ఆయన అన్నారు ఈ సమావేశంలో రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి ఎన్నికల బాండ్ల పేరుతో చట్టబద్రత చేశారని ఆయన అన్నారు ప్రజా సమస్యల మీద ఇంటింటి సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని పక్షపాతం చూపించవద్దని ఆయన కోరారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె బషీరుద్దీన్ పార్టీ మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య శాఖ కార్యదర్శి పెంట్యాల నాగేశ్వరరావు సభ్యులు తు మాటి నాగయ్య కర్లపూడి వెంకటేశ్వర్లు కందుల రామస్వామి గొడ్డుగొర్ల బుచ్చి రాములు ఏటుకూరి సతీష్ దోనోజు వీర బ్రహ్మచారి తూమాటి అనిల్ కుమార్ మదర బోయిన



ఉదయ్ తుమాటి మధుబాబు బొడ్డు గొర్ల వసంతరావు ఏటుకూరి నరసింహారావుతదితర లు పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా తేల్లూరి చిన్న ఏసు...



తల్లాడ జనవరి 2 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన తేలూరి చిన్న ఏసును రెండో తారీకు ఒకటో నెల 2025 నా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల ప్రెసిడెంట్ గా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా మరియు ఇన్చార్జిగా గత నాలుగు సంవత్సరాల నుండి వినియోగదారుల చట్టం సమాచార చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు పోక్సో చట్టం బాల్య వివాహ చట్టం విద్యాహక్కు చట్టం వృక్ష వాన చట్టం తదితర చట్టాలపై నాలుగు సంవత్సరాల నుండి సుదీర్ఘంగా పనిచేస్తుండగా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు గుర్తించి నాకు ఈరోజు హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసినందుకు నేషనల్ ప్రెసిడెంట్ కు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు అదేవిధంగా రాబోయే రోజుల్లో చట్టాలపై హక్కులపై ప్రజలకు తెలిసే విధంగా పనిచేస్తానని చెప్పటం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు

# జిసిసి హమాలీ కార్మికుల మెరుపు సమ్మెసమ్మెను ప్రారంభించిన సిఐటియు

భద్రాచలం జనవరి 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అక్టోబర్ 2024 లో జరిగిన జిసిసి సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన సమ్మెను సిఐటియు పట్టణ ఇంచార్జ్ నాయకులు గడ్డం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జీ సి సి హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల విషయమై గత మూడు నెలల క్రితం 20 24 అక్టోబర్ 3 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమిషనర్ మరియు అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా మూడు రూపాయలు దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను 20 24 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియల్స్ తో కలిపి చెల్లిస్తామని సివిల్ సప్లై అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటికి ఒప్పందం అమలు కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఒప్పందం జరిగి మూడు నెలలు కావస్తున్న నేటికీ పెరిగిన రేట్లకు సంబంధించిన జీవోను అధికారులు విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ఒప్పందాలు జరిగిన వెంటనే జీవో విడుదల చేసే వారని, కానీ ఒప్పందం జరిగి మూడు నెలల గడుస్తున్న జీవో విడుదల చేయకపోవడం సరైనది కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హమాలీల రేట్ల పెంపు జీవోను విడుదల చేసి 20 24 జనవరి నుండి ఏరియర్స్ కు బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఎస్ అజయ్ కుమార్ ,ఆర్ రాములు, పాల్గొనగా ఈరోజు సమ్మెలో జిసిసి హమాలీలు సుబ్రహ్మణ్యం, ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాపాడండి మహా ప్రభువు...

**- కాంగ్రెస్ నాయకుల ఆగడాలకు హద్దు లేదా,**

**- ఒక్కడేమో ఉసుక మాఫియా దందా**

**- మరొక్కడేమో బి ఆర్ ఎస్ కార్యకర్తల పై రివెంజ్**

తిరుమలాయపాలెం జనవరి 2 నిజం చెప్పుతం న్యూస్ ,,తిరుమలాపాలెం మండలం సుద్ధవాగుతండా కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్ ను ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య. బిఆర్ఎస్ కార్యకర్త బానోతు మల్లికార్జున్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణం చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని ,జిల్లా పోలీసు అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు తక్షణం చర్యలు తీసుకొని బిఆర్ఎస్ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితర నాయకులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవ కార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూస్ ధనుర్మాసం 18వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన ఉదయం 9 గంటలకు మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా అమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 18వ పాసుర పఠనం తాత్పర్య అర్ధము తదుపరి అనంతరం ఆరగింపు మంగళా శాసనము. తీర్ధ ప్రసాదా వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మరియు సత్యనారాయణ. శ్రీనివాస్, భరద్వాజ్, ముడుంబై లక్ష్మి. స్వప్న,



పుష్ప, మంగమ్మ. నాగమణి. సక్కుబాయమ్మ. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 2 నిజం చెపుతాం న్యూ హుజూర్ నగర్ పట్టణంలో ఆపదలో ఉన్న ఒక మహిళకి రక్తం అవసరం ఉందని రవీందర్ జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్ లను సంప్రదించడంతోజన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ ధనరాజ్ తో మాట్లాడి, బాధితులకి ఫోన్ చేసి డోనర్ నీ పంపించి కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంకులో ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది ఇప్పటికీ డాక్టర్ ధనరాజ్ 6 సార్లు రక్తం ఇవ్వడం జరిగింది. జన చైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తం కులయిలో వచ్చేది కాదు ఫ్యాక్టరీ లో ఉత్పత్తి చేసేది కాదుచెట్లకి కాసేది కాదు లిరక్తం ఒక మనిషి వొంట్లో మాత్రమే తయారయ్యేదిప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి మనిషికి కొండంత అండగా నిలిచేది ఒక్క రక్తదాత మాత్రమేరక్త దానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి జన చైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేసిన డాక్టర్ ధనరాజ్ నీ ట్రస్ట్ సభ్యులు అభినందించడం జరిగింది

# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం జనవరి 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలంప్రజాప్రభుత్వంప్రజాపరిపాలనలో భాగంగానిరుపేదలైన తెలంగాణ అడబిడ్డలవివాహనిమిత్తంసహాయర్థంగా అందించే కళ్యాణలక్ష్మి-షాదీ ముభారక్"పథకాలకు సంబంధించి దుమ్మగూడెం మండలపరిధిలోని అర్హులైన 31 మంది అడబిడ్డలకు సుమారు రూ?? 31,00,496/- స్థానిక అధికారులు మరియు నాయకుల సమన్వయంతో తహశీల్దార్ కార్యాలయం వేదికగా సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన ప్రియతమ నాయకులు.భద్రాచలం శాసనసభ్యులుతెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలోమండల సంబధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక లబ్ధిదారులు, యువజన శ్రేణులు పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.